జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజలకోసం
కరీంనగర్
జగిత్యాల - రాజన్న సిరిసిల్ల -పెద్దపల్లి
శుక్రవారం 5-9-2025 పేజీలు : 11



ముఖ్యమంత్రి సహాయ నిధి పథకం
## పేద ప్రజలకు గొప్ప వరం

మిగతా 5లో...

# స్థానిక ఎన్నికల బరిలోకి యువత




**రామగిరి, సెప్టెంబర్ 04 (ప్రజాజ్యోతి) :**
రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో యువత ప్రధాన భూమిక పోషించనున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో రోజువారీ సమస్యలతో పాటు అభివృద్ధి లోటుపాట్లపై స్పష్టమైన అవగాహన కలిగిన విద్యావంతులైన యువకులు పెద్ద ఎత్తున బరిలోకి దిగేందుకు సన్నాహాలు చేస్తున్నారు. మండలంలోని పలు గ్రామాల్లో ఇప్పటికే యువత రాజకీయ చైతన్యం పెంపొందించుకుంటూ, ప్రజల సమస్యలు %-% తాగునీటి ఇబ్బందులు, రోడ్ల దుస్థితి, పంచాయతీ నిధుల వినియోగం, నిరుద్యోగం, రైతుల సమస్యలు మొదలైన అంశాలను సవివరంగా అధ్యయనం చేస్తున్నారు. ఈసారి కేవలం ఓటర్లుగానే కాకుండా నాయకత్వం వహించే స్థాయిలో ముందుకు రావాలని వారి సంకల్పం. ఇప్పటి వరకు స్థానిక ఎన్నికలు ఎక్కువగా సంప్రదాయ రాజకీయ నాయకుల చుట్టూ తిరిగినా, ఈసారి యువత పోటీ చేస్తే కొత్త వాతావరణం ఏర్పడే అవకాశముందని గ్రామాల్లో చర్చ జరుగుతోంది. అధికార, ప్రతిపక్ష పార్టీల అభ్యర్థులతో సమానంగా స్వతంత్ర అభ్యర్థులుగా కూడా పోటీ చేయడానికి కొంతమంది యువకులు

- సంప్రదాయ రాజకీయాలకు సవాల్- గ్రామ ప్రజల్లో సానుకూల వాతావరణం
- యువ అభ్యర్థులపై గ్రామ ప్రజల్లో ఆశలు- స్వతంత్ర అభ్యర్థులుగా బరిలో...

## యుద్ధప్రాతిపదికన మరమ్మత్తు పనులు పూర్తి చేయాలి

కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

ఎల్లారెడ్డిపేట మండలం బండలింగంపల్లి గ్రామంలో ఇటీవల వర్షాలకు దెబ్బతిన్న వంతెనను పరిశీలించిన కలెక్టర్



**రాజన్న సిరిసిల్ల, సెప్టెంబర్ -04 (ప్రజా జ్యోతి)** ఇటీవల భారీ వర్షాలతో దెబ్బతిన్న వంతెన వద్ద యుద్ధప్రాతిపదికన మరమ్మత్తు పనులు పూర్తి చేయాలని పంచాయతీ రాజ్ శాఖ అధికారులను కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు. ఎల్లారెడ్డిపేట మండలం బండలింగంపల్లి గ్రామంలో ఇటీవల వర్షాలకు వంతెన వద్ద అప్రోచ్ రోడ్డు పరిసరాలు దెబ్బతిన్నాయి. ఈ సందర్భంగా కలెక్టర్ గురువారం పరిశీలించారు.అనంతరం కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మాట్లాడారు. ఇటీవల వర్షాలకు వంతెన వద్ద అప్రోచ్ రోడ్డు పరిసరాల మరమ్మత్తు పనులు పది రోజుల్లో పూర్తి చేయాలని ఆదేశించారు.

మిగతా 5లో...



## మెరుగైన విద్యా బోధన అందించేందుకు ప్రణాళికలు సిద్ధం

జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

క్వాలిటీ ఎడ్యుకేషన్ అందించేందుకు తీసుకోవాల్సిన చర్యల పై సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్

12లో...

# అన్ని శాఖల అధికారుల సమన్వయంతో నిమజ్జనానికి ఏర్పాట్లు సిద్ధం

**కోరుట్ల పట్టణంలో నిమజ్జనానికి సుమారు 200 విగ్రహాల అంచనా**

**పోలీస్ శాఖ ఆధ్వర్యంలో భారీ బందోబస్తు ఏర్పాట్లు - నిబంధనలు అతిక్రమిస్తే చట్టరీత్యా చర్యలు - డీజేలకు అనుమతి లేదు**

**సీఐ సురేష్ బాబు, ఎస్సై చిరంజీవి**








**కోరుట్ల సెప్టెంబర్ 04 ప్రజాజ్యోతి ప్రతినిధి**

కోరుట్ల పట్టణంలో పోలీస్, మున్సిపల్, విద్యుత్ తదితర అన్ని శాఖల అధికారుల సమన్వయంతో నిమజ్జనానికి ఏర్పాట్లు సిద్ధం చేసినట్లు కోరుట్ల సీఐ సురేష్ బాబు, ఎస్సై చిరంజీవి తెలిపారు. పట్టణంలోని నిమజ్జన ప్రాంతాలను గురువారం సీఐ సురేష్ బాబు, ఎస్సై చిరంజీవిలు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరుగకుండా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ప్రత్యేకంగా భారీ బందోబస్తు ఏర్పాట్లు పూర్తి చేశామన్నారు. కోరుట్ల పట్టణంలో సుమారు 200 విగ్రహాలు నిమజ్జనానికి తరలి వస్తాయని అంచనా వేసినట్లు తెలిపారు. వినాయక మండపాల నిర్వాహకులు నిర్ణిత సమయం లోగా కాలేజ్ గ్రౌండ్ వద్దకు చేరుకోవాలని సూచించారు. కాలేజ్ గ్రౌండ్ నుండి నంది చౌరస్తా, కార్గిల్ చౌక్, గాంధీ రోడ్, జవహర్ రోడ్, అంబేద్కర్ నగర్ ప్రాంతాల మీదుగా శోభాయాత్ర కొనసాగుతుందని తెలిపారు. అడుగడుగునా పోలీసుల పర్యవేక్షణలో శోభాయాత్ర కొనసాగుతుందని, వినాయక మండపాల నిర్వాహకులు సంయమనం పాటించాలని, శాంతియుతంగా నిమజ్జనోత్సవం జరుపుకోవాలని విజ్ఞప్తి చేశారు. నిమజ్జనంలో డీజేలకు అనుమతి లేదని తెలిపారు. నిమజ్జనంలో పాల్గొనే నిర్వాహకులు మద్యం సేవించరాదని, భక్తి భావంతో పండుగ నిర్వహించుకోవాలని కోరారు. నిబంధనలు పాటిస్తూ పోలీస్ శాఖకు సహకరించాలని కోరారు. అతిక్రమిస్తే చట్టరీత్యా చర్యలు కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.

# జగిత్యాలలో ప్రెస్ క్లబ్ గణేష్ నిమజ్జన మహోత్సవం

## సనాతన స్ఫూర్తి కలియుగంలో వెలుగు




**జగిత్యాల, సెప్టెంబర్04, ప్రజాజ్యోతి**

జగిత్యాల జిల్లా కేంద్రంలోని తహసీల్ చౌరస్తా వద్ద గల టియూడబ్ల్యూజే ఐజేయు అనుబంధ ప్రెస్ క్లబ్ కార్యాలయంలో గణపతి బాప్పా మొరియా నినాదాలతో ప్రారంభమైన వినాయక నవరాత్రి మహోత్సవాలు బుధవారం రోజు న నిమజ్జన మహోత్సవంతో ఘనంగా ముగిశాయి. ఏడు రోజులపాటు జర్నలిస్టులు, వారి కుటుంబాలు, పట్టణ ప్రజలు కలిసి అత్యంత భక్తి శ్రద్ధలతో గణేశ నవరాత్రి ఉత్సవాలు నిర్వహించుకున్నారు ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ ప్రాంగణం వేద మంత్రోచ్చారణలు, భజనలు, శంఖనాదాలతో ఆధ్యాత్మిక వాతావరణాన్ని సంతరించుకుందిప్రతిరోజూ సహస్రనామార్చనలు, ప్రత్యేక పూజలు జరిగి మహిళలు, చిన్నారులు సమర్పించిన పూలు, పండ్లు, నైవేద్యాలు వాతావరణాన్ని మరింత పవిత్రతతో నింపాయి. యువత భజన బృందాలు గణనాయకుని మహిమను కీర్తిస్తూ సంబరాలను వైభవంగా తీర్చిదిద్దగా జగిత్యాల ప్రజలమనసులను హత్తుకు న్నాయి. బుధవారం రోజున నిమజ్జన శోభాయాత్ర తహసీల్ చౌరస్తా నుండి చింతకుంట చెరువు వరకు అద్భుతంగా సాగింది. శంఖాలు, మృదంగాలు, డప్పు వాయిద్యాలు, భక్తి నినాదాలతో గణపయ్య ఊరేగింపుఅందరినీఉత్సాహభరితులను చేసింది. "గణపతి బాప్పా మొరియా మంగళ మూర్తి మోరియా" నినాదాలు ఆ ప్రాంతమంతా మారుమ్రోగగా, ప్రజలు భక్తి నిండిన చూపులతో శోభాయాత్రను వీక్షించారు. కలియుగంలో లోభం, అశాంతి, అన్యాయం పెరుగుతున్న తరుణంలో గణనాయకుని ఉత్సవాలు ప్రజలకు ఆధ్యాత్మిక మార్గాన్ని చూపుతున్నాయని వక్తలు పేర్కొన్నారు. గణేశుడు అడ్డంకులను తొలగించే వాడే కాక, మనసును నిర్మలంగా చేసి జ్ఞాన మార్గం వైపు నడిపించే దైవమని తెలిపారు.నిమజ్జన సమయానికి గణపయ్య విగ్రహానికి పూలదండలు, హారతులు అర్పించి భక్తులు కన్నీరుమున్నీ రయ్యారు. "మా ప్రాంగణంలో ఏడు రోజులు నివసించి ఆశీర్వదించిన గణపయ్య మళ్లీ వచ్చే ఏడాది రావాలి" అని భక్తి పూర్వకంగా ప్రార్థించారు. అనంతరం ప్రతిమను నిమజ్జనం చేసి మహోత్సవాలను ముగించారు.ప్రెస్ క్లబ్ సభ్యులు మాట్లాడుతూ జర్నలిస్టులు సమాజ సమస్యలను మాత్రమే కాకుండా సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుతూ ప్రజలతో కలిసి భక్తి మార్గంలో నడవడం సమాజానికి ఆదర్శమని అన్నారు.జగిత్యాలలో ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో జరిగిన గణపతి ఉత్సవ నిమజ్జన వేడుకలు భక్తి, ఆనందం, ఐక్యత, సంస్కృతి కలయికగా నిలిచాయి. కలియుగంలోనూ ఇలాంటి ఉత్సవాలు కొనసాగడం సనాతన ధర్మానికి కొత్త వెలుగుని తెస్తుందని ప్రజలు అభిప్రాయపడ్డారు.

# జ్యోతి హై స్కూల్‌లో ముందోస్తు ఓనమ్ వేడుకలు



**జగిత్యాల టౌన్, సెప్టెంబర్04,ప్రజాజ్యోతి**

జగిత్యాల పట్టణం లోనీ జ్యోతి హైస్కూల్ ఐఐటీ అకాడమీ లో 05 సెప్టెంబర్ శుక్రవారం రోజున జరగబోయే ఓనం పండుగను ముందస్తుగా గురువారం రోజున ఘనంగా నిర్వహించారు. ఈ పండుగను ప్రతి సంవత్సరం మలయాళ క్యాలెండర్‌లోని చింగం నెలలో మహాబలి చక్రవర్తి జ్ఞాపకార్థంగా, పంటల పండుగగా జరుపుకుంటారు.ఈ సందర్భమగా విద్యార్థులు కేరళ సంప్రదాయ దుస్తులతో హాజరై, పూలరంగవల్లి అలంకరణ, సాంస్కృతిక కార్యక్రమాలుపాటలు, నృత్యాలు, చిన్న నాటికల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఉపాధ్యాయులు ఒణం యొక్క సాంస్కృతిక ఆధ్యాత్మిక ప్రాముఖ్యతను, ఐకమత్యం్రపేమ%-%ఓసహోదర భావం వంటి విలువలను వివరించారు.ఒణం పండుగను చింగం నెలలోని మొదటి రోజు "అథం" నుండి ప్రారంభించి, పదో రోజు "తిరువోణం" వరకు జరుపుకుంటారు. ముఖ్య వేడుకలు తిరువోణం రోజునే నిర్వహించబడతాయి. ఈ పండుగ కేరళ ప్రజల జీవితంలో ఐకమత్యం, ఆనందం, సంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తుంది.ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ శ్రీ బియ్యాల హరి చరణ్ రావు గారు, శ్రీధర్ రావు గారు, మౌనిక రావు, అజిత , కేరళ ఉపాధ్యాయులు మోలీ ,రాజేశ్ , అనురాజ్, శ్రీ నందిని , ఉపాధ్యాయ బృందం విద్యార్థిని, విద్యార్థులుపాల్గొన్నారు.

# బాల్య మిత్రుడికి అనారోగ్యం ఆర్థిక సాయం చేసిన స్నేహితులు

**మల్లాపూర్ సెప్టెంబర్ 04,ప్రజాజ్యోతి:**



తమతో ఏడవ తరగతి వరకు చదువుకున్న బాల్యమిత్రుడి ఆరోగ్య పరిస్థితి బాగోలేదని అనారోగ్య పాలై మందులు తీసుకోవ డానికి సైతం డబ్బులు లేవని తెలుసుకున్న తోటి స్నేహితులు రూ. 14వేల ఆర్థిక సహాయం, అలాగే క్వింటాల్ బియ్యం, నిత్యావసర సరుకులను అందజేసి ఉదరక చాటుకున్నారు. మల్లాపూర్ మండలంలోని రత్నాపూర్ గ్రామానికి చెందిన కారుక సాగర్ అంగవైకల్యం, ఫిట్స్ వ్యాధితో బాధపడుతూన్నాడు. ఇటీవల కాలంలో తల్లి మరణించగా తండ్రి ఆరోగ్య పరిస్తితి బాగోలేదని సాగర్ ఆరోగ్య రీత్యా మందులు తీసుకోవడానికి కూడా డబ్బులు లేవని తెలుసుకుని సాగర్ తో 2003-04 లో ఏడవ తరగతి చదువుకున్న తోటి మిత్ర బృందం ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా మిత్రులు మాట్లాడుతూ ఆరోగ్య పరిస్థితి బాగోలేదని అధైర్య పడవద్దని, సాగర్ కుటుంబానికి అండగా ఉంటామని తెలిపారు. అనారోగ్యంతో బాధపడుతున్న స్నేహితుడికి ఆర్థిక సహాయం అందించిన మిత్రులకి గ్రామ ప్రజలు అభినందనలు తెలిపారు. పెళ్లిరోజు పుట్టినరోజు సందర్భంగా ఎంతో డబ్బుని వృధాగా ఖర్చు చేస్తున్న ఈ తరం యువత ఎవరైనా ఉంటే సాగర్ దయనీత పరిస్థితి గ్రహించి ఆర్థిక సహాయం అందించాలని కోరారు.ఈ కార్యక్రమంలో మేడి వినోద్, జార్ల సాగర్, దేవ శ్రీను, లక్ష్మణ్, సత్యంగౌడ్, లింగమని, ప్రవంతి, ఏడవ తరగతి మిత్ర బృందం తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ అధికారులు పొలం బాట కార్యక్రమం

- రైతులకు విద్యుత్ ఆదా గురించి మెలుకువలు వివరించారు

- విద్యుత్ సమస్యలపై టోల్ ఫ్రీ నెంబర్ 1912



**జగిత్యాల, సెప్టెంబర్ 4, ప్రజా జ్యోతి :** జగిత్యాల జిల్లా రాయికల్ మండలంలోని వడ్డె లింగాపూర్ విద్యుత్ సెక్షన్ చెర్ల కొండాపూర్ గ్రామంలో బుధవారం పొలం బాట కార్యక్రమం నిర్వహించడం జరిగింది అని అసిస్టెంట్ ఇంజనీర్ రాజేశంతెలిపినారు .ఈకార్యక్రమంలో రైతులకు ఆటో స్టాటర్స్ తొలగించి కెపాసిటర్స్ బిగించుకోవాల్సిందిగా తెలపడం జరిగింది, విద్యుత్తు లైన్ లో, ట్రాన్స్ఫార్మర్ ప్రాబ్లమ్స్ గాని రైతులు నేరుగా ముట్టకుండా మా యొక్క విద్యుత్ సిబ్బందికి తెలుపాలని లేదా మా యొక్క టోల్ ఫ్రీ నెంబర్ 1912 కు కాల్ చేయగలరని తెలిపారు, ఈ కార్యక్రమంలో ఏఈ రాజేశం , లైన్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, లైన్మెన్ లక్ష్మణ్, ఏ ఎల్ ఎమ్ ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## సహకార సంఘంపై ఆరోపణలు తగదు

**ప్యాక్స్ చైర్మెన్ మెన్నేని రాజనర్సింగరావు**



**కొడిమ్యాల,సెప్టెంబర్ 04,(ప్రజాజ్యోతి):** కొడిమ్యాల మండలంలోని సహకార సంఘాలపై గురువారం ఒక దినపత్రిక లో తప్పుడు కథనం ప్రచురించారని కొడిమ్యాల ఫ్యాక్స్ చైర్మన్ రాజనర్సింగరావు ఆరోపించారు.మండల కేంద్రంలోని ఫ్యాక్స్ కార్యాలయంలో గురువారం విలేకరులతో ఆయన మాట్లాడుతూ సొసైటీ పరిధిలో ఏమైనా అవకతవకలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని ఇలా తప్పుడు కథనాలు రాయడం సరికాదని అన్నారు.ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోనే మెరుగైన సేవల్ని రైతులకు అందజేస్తున్నామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు అభిషేక్ రెడ్డి, నారాయణ ,గంగరాజం ,శంకర్,రవి,శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## మాతృశ్రీ హైస్కూల్లో టీచర్స్ డే సెలబ్రేషన్స్

**మెట్ పల్లి ప్రతినిధి, సెప్టెంబర్ 4 , ప్రజా జ్యోతి :**



పట్టణంలోని గురువారం ముందస్తు ఉపాధ్యాయ దినోత్సవం వేడుకలను మాతృశ్రీ హైస్కూల్లో ఘనంగా నిర్వహించామని పాఠశాల కరస్పాండెంట్ ఇందూరి రాజ్ కుమార్ తెలిపినారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని నర్సరీ నుండి పదవ తరగతి విద్యార్థిని విద్యార్థులు టీచర్స్ లాగా బోధనలు చేయడం జరిగింది. విద్యార్థిని విద్యార్థులు ఉపాధ్యాయులకు శుభాకాంక్షలు తెలిపినారు. డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ ను గుర్తు చేసుకుంటూ పాఠశాల లో వేడుకలు జరగడం ఆనందకమైనదిగా ప్రిన్సిపాల్ రమాదేవి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ పద్మారాణి, ఇంచార్జ్ వినయ్ కుమార్, నీరజ, ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు

## నవ్య కాలేజ్ విద్యార్థుల దీపోత్సవం బొఘాలతో గణేశ నవరాత్రులలో సనాతన ధర్మ జ్యోతి



**జగిత్యాల,సెప్టెంబర్04,ప్రజాజ్యోతి** జగిత్యాల పట్టణంలోని నవ్య బాలిక జూనియర్ కాలేజ్ విద్యార్థినిలు గణేశ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఘనంగా దీపోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమం కాలేజ్ కరస్పాండెంట్ శ్రీపాద నరేష్ ఆధ్వర్యంలో, ప్రిన్సిపాల్ గాలిపెల్లి ఈశ్వర్ మార్గదర్శకత్వంలో, సమాజానికి ఆధ్యాత్మిక స్ఫూర్తి నింపుతూ, యువతలో సంస్కార జ్యోతిని వెలిగిస్తూ ఎంతో వైభవంగా జరిగింది.ప్రతిరోజు ఒక్కొక్క విధంగా నిర్వహిస్తున్న గణేశ నవరాత్రి ప్రత్యేక కార్యక్రమాలు, విద్యార్థుల జీవితాల్లో సనాతన ధర్మపువిలువలనునాటుతున్నాయి ఆరాధన అంటే కేవలం పూజలతో ముగిసిపోకుండా ఆచరణలో ఆ విలువలు ప్రతిబింబించడమే సనాతన ధర్మం చెప్పే సందేశం విద్యార్థుల దీపోత్సవం కేవలం ఆధ్యాత్మిక ఉత్సవం కాకుండా ఒక సాంఘిక మేల్కొలుపులా ఉందివెలుగు అంటే జ్ఞానం, చీకటి అంటే అజ్ఞానం. దీపం వెలిగించడం అంటే మనఅంతరంగంలోని అజ్ఞానాంధకారాన్ని తొలగించడం. గణపతి నవరాత్రులలో దీపోత్సవం నిర్వహించడం అనేది మనకు తెలియజేస్తుంది జ్ఞానం అనే దివ్యజ్యోతి మన జీవితాలను మారుస్తుంది, సమాజంలో శాంతి, ఐక్యత, సద్గుణాలను పెంపొందిస్తుంది. దీపం అనేది ఆత్మజ్యోతికి ప్రతీక. విద్యార్థులు దీపాల వెలిగింపు తో ఒక శుభసూచన ఇచ్చారు యువత భవిష్యత్తు వెలుగుతో నిండాలి అని పిలుపునిచ్చారు అలాగే పిల్లలు తీసుకు వచ్చిన 108 బొఘాలతో స్వామివారి కి సమర్పించారు తదుపరి ప్రిన్సిపాల్ మాట్లాడుతూభారతీయ సంస్కృతిలో గణేశుడు 'విఘ్నేశ్వరుడు' మాత్రమే కాదు, 'విద్యా దైవం'. చదువును ప్రారంభించే ముందు గణపతి ప్రార్థన చేస్తారు. ఎందుకంటే విద్యార్థులు విద్యలో ముందుకు సాగాలంటే మొదట అడ్డంకులను తొలగించాలి. గణేశ నవరాత్రులలో విద్యార్థులు ప్రతిరోజు విభిన్నమైన పూజా క్రమాలను చేపట్టడం ద్వారా వారి అంతరంగంలో క్రమశిక్షణ, భక్తి, సమిష్టి భావం పెంపొందుతుంది. మండపంలో గణపతి నామస్మరణతో విద్యార్థులు బజనలతో మారుమ్రోగింది విద్యార్థులు ఇలా చేయడం వల్ల సమాజానికి ఒక ఆధ్యాత్మిక సందేశం ఇచ్చింది.నేటి యువత ఆధునికతలో నిండిపోతూ, సంస్కారాలు, ఆచారాలు మరిచిపోతున్న సందర్భంలో, ఇలాంటి ఉత్సవాలు వారికి మార్గదర్శకాలు. దీపోత్సవం ద్వారా విద్యార్థులు కేవలం పూజలో పాల్గొనడమే కాదు, సమాజానికి ఒక సందేశం ఇచ్చారు జ్ఞానం, భక్తి, క్రమశిక్షణ కలిగిన జీవితం మాత్రమే సమాజాన్ని ఉన్నత స్థితికి తీసుకువెళ్తుంది. కాలేజ్ ప్రిన్సిపాల్ గాలిపెల్లి ఈశ్వర్ కూడా ఇదే విషయాన్ని ప్రాముఖ్యతగా పేర్కొంటూ, "వెలుగు అంటే జ్ఞానం, జ్ఞానం అంటే మానవ జీవితానికి ఆధారం" అన్నారు. ప్రతి దీపం ఒక ఆశాకిరణంలా, ప్రతి మంత్రం ఒక సత్ప్రేరణలా సమాజంలో వ్యాప్తి చెందింది.సనాతన ధర్మం మానవుడి ఆత్మలో దాగి ఉన్న దివ్య శక్తిని వెలికి తీయడానికి మార్గదర్శకం. ఈ దీపోత్సవం ద్వారా విద్యార్థులు అందించిన సందేశం ఏమిటంటే %-% భక్తి అనేది కేవలం ఆలయంలో కాకుండా, ప్రతి మనిషి మనసులో వెలుగులా నిలవాలి. ఆధ్యాత్మిక చైతన్యం, జ్ఞానం, క్రమశిక్షణ, సమిష్టి భావం ఉంటేనే సమాజం సజ్జన మార్గంలో నడుస్తుంది.నవ్య కాలేజ్ విద్యార్థుల దీపోత్సవం గణేశ నవరాత్రి ఉత్సవాల్లో ఒక అపూర్వ శోభను తీసుకువచ్చింది. ఇది కేవలం ఒక ధార్మిక వేడుక మాత్రమే కాదు, యువతలో సంస్కార సేద్యం చేసిన ఒక ఆధ్యాత్మిక పాఠశాల. గణపతి బప్పకు అర్పించిన ఈ దీపాలు సమాజానికి ఒక నూతన వెలుగుని చూపించాయి. భక్తి, సంస్కృతి, జ్ఞానం, వెలుగు %-% ఇవన్నీ సమిష్టిగా కలిసిన ఈ వేడుక యువతకు చిరస్మరణీయ అనుభూతిని అందించింది.

## సర్కార్ యూత్ యువకుల గణపతి శోభ

**అంగ రంగ వైభవంగా ప్రతి రోజు పూజలు - భక్తి శ్రద్ధలతో అన్నదానం నిర్వహణ**



**జగిత్యాల టౌన్, సెప్టెంబర్04,ప్రజాజ్యోతి** జగిత్యాల పట్టణంలోని వాణి నగర్ ప్రాంతంలో సర్కార్ యూత్ యువకులు గణపతి నవరాత్రి ఉత్సవాలను అత్యంత భక్తిశ్రద్ధలతో ప్రారంభించి ఒక విశిష్ట గణేశ మండపాన్ని నెలకొల్పారు ఈ మండపంలో ప్రతి రోజు జరిగే పూజలు, భజనలు, సాంస్కృతిక కార్యక్రమాలతో పాటు సమాజంలో ఐక్యత, సేవా దృక్పథం, ఆధ్యాత్మిక చైతన్యం ప్రతిధ్వనిస్తున్నాయి.ఈ మహోత్సవానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన మాజీ మంత్రివర్యులు టి. జీవన్ రెడ్డి గణేశుడికి పూజలు నిర్వహించి యువతకు విలువైన సందేశాన్ని అందించారు మాజీ మంత్రివర్యుల టి జీవన్ రెడ్డి మాట్లాడుతూ గణపతి నవరాత్రి ఉత్సవాలు కేవలం ధార్మిక వేడుకలు మాత్రమే కాకుండాసమాజంలో సామరస్యాన్నిభక్తిని, సేవా తత్వాన్ని పెంపొందించే అద్భుత వేదిక అని గుర్తుచేశారు. యువత ఈ ఉత్సవాలను క్రమశిక్షణతో సమన్వయంతో నిర్వహించడం సమాజంలో ఉన్నతమైన మార్పుకు సూచిక అని అన్నారు ఈ సందర్భంలో మాజీ మంత్రి వర్యులు మాట్లాడుతూ హిందువుల ఆధ్యాత్మిక సంప్రదాయాలు కేవలం పూజలకే పరిమితం కావు ఇవి మన మధ్య భేదాలను తొలగించి సమాజంలో ప్రేమ, సౌహార్దం, సహకారం పెంచే బలమైన బంధాలు అని అన్నారు యువత ఇలాంటి ఉత్సవాలద్వారా ఐక్యతను ప్రదర్శిస్తే దేశానికి అపారమైన శక్తిలభిస్తుందిఅన్నారు.సనాతన ధర్మం అనేది కేవలం పాతకాలపు ఆచారాల సమాహారం కాదు, భవిష్యత్తుకు మార్గదర్శకం. జీవన్ రెడ్డి యువతను ఉద్దేశించి భారతదేశ భవిష్యత్తు మీ చేతుల్లో ఉంది మీరు సనాతన ధర్మాన్ని పరిరక్షించి, దానిని సక్రమంగా ఆచరించినప్పుడు మాత్రమే మన దేశం ప్రపంచానికి ఒక ఆదర్శంగా నిలుస్తుంది. పాశ్చాత్య ప్రపంచం విజ్ఞానంలో, సాంకేతికతలో ముందంజ వేసినా, మనకు ఉన్న ఆధ్యాత్మిక సంపద, సనాతన విలువలు మనకే ప్రత్యేకమైనవి. ఈ విలువలను మీరు నిలబెట్టినప్పుడు భారత్ నిజమైన విశ్వగురు అవుతుంది అని పిలుపునిచ్చారు.ఈ సందర్భంలో సర్కారు యూత్ సభ్యులు అన్నదానాన్నిప్రారంభించడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది యూత్ సబ్యులు మాట్లాడుతూ అన్నదానం అనేది సనాతన ధర్మంలో అత్యున్నత దానం ఈ సంప్రదాయాన్ని యువత ఆచరిస్తూ భక్తులందరికీ భోజనం పెట్టడం ద్వారా సమాజానికి ఐక్యత సందేశాన్ని అందించారు జీవన్ రెడ్డి ఈ సందర్భాన్ని ప్రశంసిస్తూ, అన్నదానంతోఆకలితీరుస్తారుమాత్రమే కాదు, మనసుకు ఆనందం, సమాజానికి ఐక్యత, దేశానికి ధర్మబద్ధత కలుగుతుంది అని పేర్కొన్నారు.యువతకు సందేశం ఇస్తూ గ్లోబల్ స్టాండర్డ్స్ వైపుసనాతన ధర్మం విలువలు నిజాయితీ, కరుణ, సేవ, క్రమశిక్షణ, సహనం ఇవి కేవలం వ్యక్తిగత జీవనానికే కాదు, దేశానికి కూడా మార్గదర్శకాలు అని వివరించారు జీవన్ రెడ్డి యువతను ఉద్దేశించి మీరు ఈ విలువలను ఆచరిస్తే, మీ జీవితమే కాక దేశ భవిష్యత్తు కూడా వెలుగొందుతుంది సనాతన ధర్మం ఆధారంగా నడిచే యువత ఉన్నప్పుడే భారత్ దేశం గ్లోబల్ స్టాండర్డ్స్లో ముందంజలో నిలుస్తుంది అన్నారు.వాణి నగర్ యువత నిర్వహించిన ఈ గణేశ మండపంకేవలం పండుగవేడుకలకు మాత్రమే పరిమితం కాకుండా, ఆధ్యాత్మికత, సేవ, సామరస్యానికి ప్రతీకగా నిలిచింది మాజీ మంత్రి టి. జీవన్ రెడ్డి ఆశీర్వచనాలు, ప్రేరణాత్మక సందేశాలు యువతకు కొత్త ఉత్సాహం, స్ఫూర్తిని అందించాయి.ఈ తరహా ఉత్సవాల ద్వారా యువతకు సనాతన ధర్మం సారాన్ని తెలియజేయడం, దానిని సమాజంలో ఆచరణలోకి దింపడం నిజమైన దేశ సేవ. ఇలాగే హిందూ ధర్మాన్ని పరిరక్షిస్తూ, సమాజంలో సామరస్యాన్ని నిలబెట్టుకుంటూ ముందుకు నడిస్తే, భారత్ ప్రపంచానికి మరల విశ్వగురువుగా నిలిచే రోజు దూరం కాదు

# ప్రకృతివైభవంతో వినాయక నవరాత్రులు



**గొల్లపల్లి, సెప్టెంబర్ 4, ప్రజాజ్యోతి**

జగిత్యాల జిల్లా గొల్లపెల్లి పట్టణం లోని వైశ్య భవన్‌లో ఆర్య వైశ్య సంఘము అధ్యక్షులు అనంతుల భూమయ్య ఆధ్వ ర్యంలో వినాయక నవరాత్రి సందర్భంగా విశిష్టమైన ఆరాధన కార్యక్రమం జరిఎ నారు ఈ ఆరాధనలో సమీప ప్రాంతాల నుండి 150 కుటుంబాలు ఏకమై పాల్గొని గణపయ్యకు 21 రకాల పండ్లు, కూరగాయలు, ఆకులను సమర్పించారు. ఈ సమర్పణ కేవలం భక్తి పరంపరగా కాకుండా, ప్రకృతిని గౌరవించాల్సిన సనాతన ధర్మ సూత్రాన్ని ప్రతిబింబించింది. పిల్లలు యువత పెద్దలు కలిసి ఈ కార్యక్రమంలో భాగస్వాములు కావడం సమాజంలో ఐక్యతకు ఆధ్యాత్మిక స్ఫూర్తికి దారితీసింది.సనాతన ధర్మం ప్రకారం ప్రతి పండు ప్రతి ఆకు ప్రతి కూరగాయలో ఒక ప్రత్యేకమైన తాత్వికత దాగి ఉంది. బెల్ల పత్రి మూడు ఆకులు ఆత్మ మనస్సు శరీర సమన్వయాన్ని సూచిస్తే తులసి పవిత్రతకు, ఆరోగ్యానికి ప్రతీక మామిడి ఆకులు ఐశ్వర్యానికి సంకేతం కాగా అరటి ఆకులువిశాలతనుతెలియజేస్తాయి. జామ ఆకులు ఆరోగ్య రక్షక శక్తిగా నిలుస్తాయి. పండ్లలో కొబ్బరికాయ సంపూర్ణ సమర్పణను,అరటిపండు సుగుణాన్ని, ఆపిల్ దీర్ఘాయుష్షును, ద్రాక్ష మాధుర్యాన్ని, జామ పండు మానసిక బలాన్ని సూచిస్తాయి. కూరగాయలలో బెండకాయ వివేకాన్ని, వంకాయ సహనాన్ని, దోసకాయ శాంతిని, గుమ్మడికాయ సంపూర్ణతను, బీరకాయ శరీరశుద్ధిని సూచిస్తాయి. ఈ విధంగా 21 రకాల సమర్పణ ద్వారా జీవనయాత్రలో సమతౌల్యం, ఆరోగ్యం, ధర్మబోధ, ప్రకృతి పట్ల గౌరవం అనే సనాతన సందేశం ప్రతిబింబించింది.అనంతుల భూమయ్య మాట్లాడుతూ, వినాయకుడు విఘ్నేశ్వరుడే కాదు, ఆయన ప్రకృతిలో సమగ్రతకు ప్రతీక 21 రకాల సమర్పణ అనేది మనిషి జీవితంలో ప్రకృతి, ఆధ్యాత్మికత ధర్మం ఏకమై ఉన్నాయని గుర్తు చేస్తుంది. యువత ఈ సందేశాన్ని గ్రహించి సనాతన విలువలతో జీవనం సాగిస్తే సమాజం సుభిక్షంగా ఉంటుంది అని వివరించారు.కుటుంబాల సమిష్టి పాల్గొనడం సమాజంలోఐక్యతకుబలమిచ్చింది. పిల్లలు తల్లిదండ్రుల వెంట వచ్చి స్వయంగా పండ్లు, కూరగాయలు, ఆకులను సమర్పించడం వారి మనసులో సనాతన ధర్మంపై గాఢమైన ముద్ర వేసింది. వేదమంత్రాల నాదం, భజనల మాధుర్యం వాతావరణాన్ని పవిత్రంగా మార్చి అందరికీ ఆధ్యాత్మిక ఆనందాన్ని కలిగించింది. అనంతరం అన్ని కుటుంబాలు కలిసి పాత ఆచారాన్ని అవలంబిస్తు అందరు ఒకఛోటా కలిసి కింద కూర్చుని సహపంక్తి భోజనంచేసిసమానత్వం, స్నేహం,ఆనందాన్నిపంచుకున్నారు.ఈ వినాయక నవరాత్రి ఆరాధనలో ప్రకృతివైభవం ప్రధాన సందేశంగా నిలిచి, యువతలో సనాతన ధర్మాన్నిమేల ్కొల్పినస్ఫూర్తిదాయకమైన ఘట్టంగా జ్ఞాపకంగా నిలిచింది.

# పట్టణ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో

# ఆర్యవైశ్య జర్నలిస్టులకు ఘన సన్మానం

**జగిత్యాల టౌన్, సెప్టెంబర్ 04, ప్రజా జ్యోతి**

జగిత్యాల పట్టణ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో వినాయక నవరాత్రి ఉత్సవాల శోభను మరింత అర్థవంతం చేస్తూ స్థానిక ఆర్యవైశ్య జర్నలిస్టులకు ఘన సన్మాన కార్యక్రమంనిర్వహించారు. సమాజఅభివృద్ధికి తమకలంతోకర్తవ్యపరమైన వైఖరితో సేవలందిస్తున్న పాత్రికేయులను సత్కరించడం ద్వారా సంఘం ఒక మహత్తరమైన సందేశాన్నిసమాజానికి అందించింది.ఈ సందర్భంగా మొదటగా వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో జర్నలిస్టులు, సంఘ నాయకులు, సభ్యులు కలిసి ప్రత్యేక పూజలు చేశారు. గణనాథుని ఆశీస్సులతో సమాజం కలసికట్టుగా ముందుకు సాగాలని ప్రార్థించారు అనంతరం సంఘ కార్యాలయంలో జరిగిన సత్కార సభలో జర్నలిస్టు మిత్రులను పట్టు వస్త్రాలు, పుష్పగుచ్ఛాలు, గుర్తింపుల బహుమతులతో ఘనంగా సన్మానించారు ఈ సన్మాన సభలో పట్టణ ఆర్యవైశ్య సంఘ అధ్యక్షులు ఊటూరి నవీన్ మాట్లాడుతూ పాత్రికేయులు కేవలం వార్తలను మాత్రమే అందించరు సమాజానికి దిశానిర్దేశం చేస్తారు ప్రత్యేకించి ఆర్యవైశ్య సమాజ అభివృద్ధి సమస్యల పరిష్కారం సాంస్కృతిక విలువల పరిరక్షణలో జర్నలిస్టుల సహకారం అమూల్యం కలం అనే శక్తి వృత్తి కర్తవ్యాన్ని మించి సమాజ సేవకు దారితీస్తే అది చరిత్రలో నిలిచిపోయే గొప్ప కార్యం అవుతుంది అని పేర్కొన్నారు.సంఘ కార్యదర్శి బొడ్ల జగదీష్ మాట్లాడుతూఈరోజుజర్నలిస్టులనుసత్కరించడం ద్వారా మనం కేవలం ఒక కార్యక్రమం చేయడం కాదు వారిని మన సమాజానికి దారి చూపే దీపాలుగా గుర్తిస్తున్నాం వారి వృత్తి నిబద్ధత మనలో ప్రతి ఒక్కరికిఆదర్శంఅన్నారు.జర్నలిస్టులు తమ స్పందనలో మాట్లాడుతూ ఆర్యవైశ్య సంఘం ఇచ్చిన ఈ గౌరవం మాకు మరింత బాధ్యతను గుర్తుచేస్తుంది సమాజ సమస్యలను



వెలుగులోకి తెచ్చి పరిష్కారం చూపేలా రాసే ప్రతిసారి ఈ సత్కారం మాకు ప్రేరణగా నిలుస్తుంది అన్నారు.ఈ సందర్భంగా పలువురు సంఘ శ్రేయోభిలాషులు మాట్లాడుతూ, మీడియా ఆధునిక సమాజంలో ఒక శక్తివంతమైన సాధనం దాన్ని సమాజ శ్రేయస్సుకోసం వినియోగించేజర్న లిస్టులత్యాగం ప్రశంసనీయమని పేర్కొన్నారు. ఆర్యవైశ్య సమాజ యువతకుమార్గ దర్శకత్వం చేయడం, వ్యాపారవేత్తల సమస్యలనుప్రతిపాదించడం ,ఆచారవ్యవహారాలను భవిష్యత్తు తరాలకు అందించడంజర్నలిస్టులద్వారా సాధ్యమవుతుందనివారు అన్నారుసత్కార సభలో పట్టణ ఆర్యవైశ్య సంఘ అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, కార్యవర్గ సభ్యులు, ప్రముఖ వ్యాపారవేత్తలు, సంఘ శ్రేయోభిలాషులు, ఆర్యవైశ్య పాత్రికేయులు సమూహంగా పాల్గొని వాతావరణాన్ని సాంస్కృతికంగా, ఆధ్యాత్మికంగా శోభాయమానంగా మార్చారు.ఈ సత్కారం జర్నలిస్టులకు నూతన ఉత్సాహాన్ని కలిగించి, సమాజ సేవలో మరింత అంకితభావంతో ముందుకు సాగేందుకు ప్రేరణనిచ్చిందనే భావన అందరిలోనూ వ్యక్తమవుతోంది.

## ఆరోగ్య సమస్యలతో గ్రామస్థుడు ఆత్మహత్య

**గొల్లపల్లి, సెప్టెంబర్ 4 (ప్రజాజ్యోతి):**



జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం దట్నూరు గ్రామానికి చెందిన జక్కుల రాజయ్య (వయస్సు 50 సంవత్సరాలు, తండ్రి మల్లయ్య) ఆరోగ్య సమస్యలతో మానసిక ఆందోళనకు లోనై పురుగుమందు సేవించి ఆత్మహత్యకు పాల్పడిన దుర్ఘటన చోటుచేసుకుంది. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం, రాజయ్య కొంతకాలంగా ఆరోగ్య సమస్యలతో బాధపడుతూ తీవ్ర ఆందోళనలో ఉన్నట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో మంగళవారం రాత్రి ఆయన ఇంట్లోనే పురుగుమందు సేవించగా, పరిస్థితి విషమించి మరణించాడని తెలిసింది.మృతుని భార్య జక్కుల శంకరవ్వ ఈ విషయమై స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా, గొల్లపల్లి పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు ఎస్.ఐ ఎం. కృష్ణసాగర్ రెడ్డి తెలిపారు. గ్రామంలో ఈ ఘటన తీవ్ర విషాదాన్ని మిగిల్చింది. గ్రామస్తులు రాజయ్య మృతిపై బాధ వ్యక్తం చేశారు

## ఫ్రెండ్లీ ప్రెస్ క్లబ్‌లో

# మట్టి గణపతి నిమజ్జనం



కోరుట్ల సెప్టెంబర్ 04 ప్రజాజ్యోతి ప్రతినిధి

ఫ్రెండ్లీ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో మట్టి గణపతి నిమజ్జన కార్యక్రమం గురువారం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ప్రత్యేక పూజల అనంతరం క్లబ్ భవనం ముందర శాస్త్రోక్తంగా పూజా కార్యక్రమాలు జరిపి గణపతికి పాలాభిషేకం చేశారు. అనంతరం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన తొట్టిలోనే నిమజ్జనం చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కోరుట్ల మున్సిపల్ కమిషనర్ రవీందర్, నేటి ఉదయం ఎడిటర్ బలిజ రాజిరెడ్డి, బీజేపీ జిల్లా నాయకులు రాచమడుగు శ్రీనివాస్ రావులు హాజరయ్యారు. వారు మాట్లాడుతూ పర్యావరణ హితం దృష్ట్యా మట్టి గణపతిని ప్రతిష్ఠించి, అదే విధంగా నిమజ్జనం చేయడం సమాజానికి ఆదర్శమని ఫ్రెండ్లీ క్లబ్ వారిని ప్రశంసించారు.నిమజ్జనం అనంతరం మిగిలిన మట్టిని క్లబ్ గౌరవాధ్యక్షులు లింగ ఉదయ్ కుమార్,అధ్యక్షుడు చిలివేరి లక్ష్మీరాజం ప్రెస్ మిత్రులకు పంపిణీ చేశారు. ఆ మట్టిని సభ్యులు తమ తమ ఇళ్లలో తులసిమందిరాల్లో వేసుకోవాలని కోరారు.ఆ మట్టిని పూజించడం అనేది సాక్షాత్తు గణపతినే పూజించినట్టే అవుతుందని ఈ సందర్భంగా పూజారి శంకర్ శర్మ వివరించారు.ఫ్రెండ్లీ ప్రెస్ క్లబ్ చేసిన ఈ పర్యావరణహిత ఆవిష్కరణ అందరినీ ఆకట్టుకుంది.

## చిట్టీల పేరుతో మోసం చేసిన

# ఇరువురిపై కేసు నమోదు

**కోరుట్ల సెప్టెంబర్ 04 ప్రజాజ్యోతి ప్రతినిధి**

అప్పులు తీసుకుని, చీటీలు కట్టించుకొని డబ్బులు ఎగ్గొట్టిన దంపతులపై కేసు నమోదు చేసినట్లు కోరుట్ల ఎస్సై చిరంజీవి గురువారం తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం..కోరుట్ల మండలం పైడిమడుగు గ్రామానికి చెందిన గుగ్గిళ్ళ రమేష్, గుగ్గిళ్ళ గాయత్రి అనే దంపతులు పైడిమడుగు గ్రామానికి చెందిన సుమారు పది మంది వ్యక్తుల దగ్గర అప్పుగా తీసుకుని, మరియు వారి దగ్గర చీటీలు కట్టించుకొని సుమారు 32 లక్షల 57,000 లను తీసుకొని గ్రామస్తులందరినీ నమ్మించి, వారు ఎవరికి డబ్బులు తిరిగి ఇవ్వకుండా ఊరి నుండి పారిపోయారు. గుగ్గిళ్ళ రమేష్ దంపతులపై పైడిమడుగు గ్రామానికి చెందిన ఆదే రవిచందర్ ఫిర్యాదు చేయగా, కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్సై చిరంజీవి తెలిపారు.

## వినాయకుడి వద్ద అన్న ప్రసాదం ప్రారంభించిన కలెక్టర్

**ఉద్యోగులు, సిబ్బందికి వడ్డించిన కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**



**రాజన్న సిరిసిల్ల, సెప్టెంబర్ – 04( ప్రజా జ్యోతి )**
గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో ఏర్పాటు చేసిన వినాయకుడి వద్ద గురువారం ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని భోజన విరామ సమయంలో కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయా శాఖల అధికారులు, సిబ్బంది, సందర్శకులకు కలెక్టర్ స్వయంగా వడ్డించారు. అనంతరం అధికారులు, సిబ్బందితో కలిసి కలెక్టర్ భోజనం చేశారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, జడ్పీ సీఈవో వినోద్ కుమార్, డీఆర్డీఓ శేషాద్రి, డీడబ్ల్యూఓ లక్ష్మీరాజం, డీఏఓ అఫ్జల్ బేగం, జిల్లా ఉద్యానవన అధికారి లత, కలెక్టరేట్ పర్యవేక్షకులు రాం రెడ్డి, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## అసంపూర్తి పనులు పూర్తి చేయాలి

**మధ్యాహ్న భోజనం గ్యాస్ స్టౌలపై సిద్ధం చేయాలి**

**డ్రైనేజ్, నీటి సమస్య పరిష్కరించాలి**

**ఎల్లారెడ్డిపేట మండలం నారాయణపూర్, రాగట్లపల్లిలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలల్లో కలెక్టర్ ఆకస్మిక తనిఖీ**



**రాజన్న సిరిసిల్ల సెప్టెంబర్ – 04 (ప్రజా జ్యోతి)**
ఎల్లారెడ్డిపేట మండలం నారాయణపూర్ గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో అసంపూర్తిగా ఉన్న గదుల నిర్మాణాలను పూర్తి చేయాలని సంబంధిత అధికారులను కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు. ఎల్లారెడ్డిపేట మండలం నారాయణపూర్, రాగట్లపల్లి గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలను కలెక్టర్ గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ విద్యార్థులకు పాఠాలు బోధిస్తున్న తీరు విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను పరిశీలించారు.మధ్యాహ్న భోజనం తప్పనిసరిగా గ్యాస్ సిలిండర్ మీద తయారుచేయాలని నిర్వాహకులకు సూచించారు. డ్రైనేజీ, నీటి సమస్యలకు పరిష్కారం చూపాలని గ్రామ పంచాయతీ కార్యదర్శిని ఆదేశించారు. రాగట్లపల్లి గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థుల హాజరు నమోదు రిజిస్టర్ల పరిశీలించారు. విద్యాలయానికి ప్రహరీ నిర్మించాలని కలెక్టర్ ఆదేశించారు.ఈ సందర్భంగా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మాట్లాడారు. ప్రాథమిక పాఠశాల విద్యార్థులతో నిత్యం అన్ని పాఠ్యాంశాలు చదివించాలని, రాయించాలని, అభ్యాసన సామర్థ్యాల ఆధారంగా బోధించాలని ఉపాధ్యాయులకు సూచించారు.కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ సబేరా బేగం, సిరిసిల్ల ఆర్డీవో వెంకటేశ్వర్లు, ఈఈ పీఆర్ సుదర్శన్ రెడ్డి, తహసీల్దార్ సుజాత, ఎంపీడీఓ సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

# కరీంనగర్‌లో గణేష్ నిమజ్జనం..ట్రాఫిక్ ఆంక్షలు

**నిమజ్జనం జరిగే రూట్లలో ట్రాఫిక్ మళ్లింపులు**

**పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం**



**కరీంనగర్ క్రైం,సెప్టెంబర్ 04,ప్రజాజ్యోతి:**
కరీంనగర్ లో నేడు కొనసాగనున్న గణేష్ నిమజ్జ కార్యక్రమానికి ట్రాఫిక్ ఆంక్షలు విధించినట్లు కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం తెలిపారు,ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ మానకొండూర్,చింతకుంట,కొత్తపల్లిలో నిమజ్జనం జరిగే రూట్లలో శుక్రవారం ట్రాఫిక్ మళ్లింపులు ఉంటాయన్నారు,

**మానకొండూర్ ట్రాఫిక్ మళ్లింపులు..**
హుజూరాబాద్ నుంచి కరీంనగర్ వైపు వచ్చే వాహనాలు మానకొండూర్ పల్లె బస్టాండ్ వద్ద నుంచి ముంజంపల్లి,పోరండ్ల వైపు మళ్లిస్తారు.ఆ తర్వాత తిమ్మాపూర్ వద్ద రాజీవ్ రోడ్డుకు చేరుకుని, అక్కడి నుంచి కరీంనగర్‌కు వెళ్లవచ్చు, నిమజ్జనం తర్వాత తిరిగి వెళ్లే వాహనాలు కూడా ఇదే మార్గంలో అంటే ముంజంపల్లి, పోరండ్ల మీదుగా తిమ్మాపూర్‌కు చేరుకుని, అక్కడి నుంచి కరీంనగర్‌కు వెళ్లాలి.కరీంనగర్ నుంచి హుజూరాబాద్ వైపు వెళ్లే వాహనాలకు ఎలాంటి మళ్లింపులు ఉండవు.అవి యథావిధిగా తమ మార్గంలో ప్రయాణించవచ్చు.

**కొత్తపల్లి ట్రాఫిక్ మళ్లింపులు..**
జగిత్యాల నుంచి కరీంనగర్ వైపు వచ్చే వాహనాలను వెలిచాల ఎక్స్ రోడ్డు వద్ద మల్కాపూర్,చింతకుంట,పద్మనగర్ ఎక్స్ రోడ్డు, ఎన్టీఆర్ విగ్రహం మీదుగా సిరిసిల్ల బైపాస్ రోడ్డు నుంచి కరీంనగర్ పట్టణానికి మళ్లిస్తారు.అవసరమైతే కరీంనగర్ నుంచి జగిత్యాల వైపు వెళ్లే వాహనాలకు అవసరమైనప్పుడు రేకుర్తి జంక్షన్ వద్ద యూనివర్సిటీ ఎక్స్ రోడ్డు,మల్కాపూర్ వైపు మళ్లించి,వెలిచల ఎక్స్ రోడ్డు వద్ద జగిత్యాల రోడ్డుకు చేరుకుంటారు.

**నిమజ్జనం పాయింట్ల వద్ద..**
చింతకుంట,కొత్తపల్లి నిమజ్జనం తర్వాత ఈ పాయింట్ల వద్దకు వచ్చిన వాహనాలు 'యు' టర్న్ తీసుకుని అదే మార్గంలో కరీంనగర్‌కు తిరిగి వెళ్లాలి.సెప్టెంబర్ 05, నుంచి సెప్టెంబర్ 06 వరకు గ్రానైట్,ఇతర భారీ సరుకు రవాణా వాహనాలను అనుమతి లేదని ఈ నిబంధనలను తప్పక పాటించాలని పోలీస్ కమిషనర్ విజ్ఞప్తి చేశారు.

# ముఖ్యమంత్రి సహాయ నిధి పథకం పేద ప్రజలకు గొప్ప వరం

**ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**

**ముఖ్యమంత్రి సహయ నిది చెక్కులను పంపిణి చేసిన ప్రభుత్వ విప్**

**కోనరావుపేట: సెప్టెంబర్.04(ప్రజా జ్యోతి)**
ముఖ్యమంత్రి సహాయనిధి పథకం పేద ప్రజలకు గొప్ప వరమని రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు కోనరావుపేట మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో అర్హులైన 32 మంది లబ్ధదారులకు 10 లక్షల 22 వేల ఐదు వందల విలువ గల ముఖ్యమంత్రి సహాయ నిది చెక్కులను గురువారం రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ లబ్దిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దేశంలోనే తెలంగాణ రాష్ట్రం మెడికల్ హబ్‌గా మారిందన్నారు.. వైద్యారోగ్య రంగంలో తెలంగాణ రాష్ట్రం సాధిస్తున్న ప్రగతి, ఇతర రాష్ట్రాలకు స్ఫూర్తిదాయకంగా మారిందని రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా రేవంత్‌రెడ్డి బాధ్యతలు చేపట్టగానే రాజీవ్ ఆరోగ్యశ్రీ పరిమితిని రూ.5 లక్షల నుంచి రూ.10 లక్షలకు పెంచి ప్రజా ఆరోగ్య భద్రతపై ప్రభుత్వానికున్న చిత్తశుద్ధిని చాటుకున్నారని తెలిపారు.మన ప్రాంతంలో వివిధ ఆరోగ్య సమస్యలతో చికిత్స తీసుకున్న వారికి ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వార, ఎల్ఓసి ల ద్వారా ఇప్పటి వరకు 20 కొట్లు పై చిలుకు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు.పేదలకు వైద్య పరంగా ఎలాంటి ఇబ్బందులూ తలెత్తకుండా ఉండాలని రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు.గత ప్రభుత్వం ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా 10 సంవత్సరాలలో 400 కోట్లు పంపిణీ చేస్తే ప్రజా ప్రభుత్వ ఏర్పడిన నాటినుండి నేటి వరకు 800 కోట్ల మేర లబ్ధిదారులకు పంపిణీ చేయడం జరిగింది అన్నారు.

**పాఠశాల్లో,కళాశాలల్లో మౌలిక సదుపాయాల కల్పనకు కృషి**



పాఠశాల్లో,కళాశాలల్లో మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తున్నట్లు రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు.కోనరావుపేట కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయలకు 56 లక్షలు, కోనరావుపేట ప్రభుత్వ జూనియర్ కళాశాలకు 19 లక్షలు నిధులు మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారని ఈ నిధులతో ఆయా కళాశాలల్లో పాఠశాలలో బిల్డింగ్ మరమ్మతులకు,విద్యుత్, త్రాగునీటి మరమ్మతులు,పారిశుద్ధ్యల అవసరాలకు వినియోగించుకోనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు షేక్ ఫిరోజ్ పాషా కొనరావుపేట మార్కెట్ కమిటీ చైర్మన్ కచ్చకాయల ఎల్లయ్య కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు జగన్ రెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు చేపూరి గంగాధర్ తాసిల్దార్ వరలక్ష్మి ఎంపీడీవో శంకర్ రెడ్డి మార్కెట్ డైరెక్టర్లు నాయకులు వీరబోయిని తిరుపతి తదితరులు పాల్గొన్నారు

# యుద్ధప్రాతిపదికన మరమ్మత్తు పనులు పూర్తి చేయాలి

**కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**

**ఎల్లారెడ్డిపేట మండలం బండలింగంపల్లి గ్రామంలో ఇటీవల వర్షాలకు దెబ్బతిన్న వంతెనను పరిశీలించిన కలెక్టర్**



**రాజన్న సిరిసిల్ల, సెప్టెంబర్ –04 (ప్రజా జ్యోతి)**
ఇటీవల భారీ వర్షాలతో దెబ్బతిన్న వంతెన వద్ద యుద్ధప్రాతిపదికన మరమ్మత్తు పనులు పూర్తి చేయాలని పంచాయతీ రాజ్ శాఖ అధికారులను కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు. ఎల్లారెడ్డిపేట మండలం బండలింగంపల్లి గ్రామంలో ఇటీవల వర్షాలకు వంతెన వద్ద అప్రోచ్ రోడ్డు పరిసరాలు దెబ్బతిన్నాయి. ఈ సందర్భంగా కలెక్టర్ గురువారం పరిశీలించారు.అనంతరం కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మాట్లాడారు. ఇటీవల వర్షాలకు వంతెన వద్ద అప్రోచ్ రోడ్డు పరిసరాల మరమ్మత్తు పనులు పది రోజుల్లో పూర్తి చేయాలని ఆదేశించారు. దీనికి కావలసిన అన్ని ఏర్పాట్లు చేయాలని సూచించారు. మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ సబేరా బేగం, సిరిసిల్ల ఆర్డీవో వెంకటేశ్వర్లు, పంచాయతీ రాజ్ శాఖ ఈఈ సుదర్శన్ రెడ్డి, తహసీల్దార్ సుజాత, ఎంపీడీఓ సత్తయ్య, పీఆర్ డీఈ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళా సాధికారత సంకల్ప కార్యక్రమం



**రాజన్న సిరిసిల్ల సెప్టెంబర్ 4( ప్రజా జ్యోతి)**

మహిళా సాధికారికత సంకల్ప పది రోజుల కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ నర్సింగ్ కళాశాలలో కార్యక్రమం నిర్వహించారు. దీనిలో భాగంగా నర్సింగ్ కోర్స్ చదువుతున్న విద్యార్థులందరికీ జిల్లా సంక్షేమ అధికారి లక్ష్మీ రాజ్యం మాట్లాడుతూ మహిళ సాధికారికత లింగ వివక్ష గురించి విపులంగా వివరించారు. దీనిలో భాగంగా గర్భస్థ నిండ లింగ నిర్ధారణ చట్టం గృహహింస చట్టం బాలలపై లైంగిక వేధింపుల నివారణ చట్టం బాల్యవివాహాల నిషేధ చట్టం, బాల కార్మిక చట్టం గురించి వివరించడం జరిగింది. ఈ సందర్భంగా టోల్ ఫ్రీ నెంబర్ ల గురించి వివరించడం జరిగింది. అత్యవసర పరిస్థితులలో వెంటనే సమయస్ఫూర్తితో టోల్ ఫ్రీ నెంబర్లకు మహిళా హెల్ప్ లైన్ నెంబర్ 181,112,1098 కాల్ చేసినట్లయితే సత్వరం సహాయం అందుతుందని తెలియజేయడం జరిగింది, అలాగే ఇన్ఫర్మేషన్ ఆక్ట్ ఐటి ఆక్ట్ ప్రకారం ఎవరైనా అశ్లీల, అసభ్య సమాచారము మెసేజ్ లు పంపితే వెంటనే వారిపై పోలీస్ వారికి సమాచారం ఇచ్చినట్లయితే ఎఫైర్ నమోదు చేయబడుతుందని చెప్పడం జరిగింది %ూనజు ్ఘుఎ% యొక్క సేవలు వినియోగించుకోవాలని తెలియజేయడం జరిగింది. అలాగే మధ్యాహ్నం మెడికల్ వైద్య ఆరోగ్యశాఖ సహాయంతో హెచ్ఐవి ఎయిడ్స్ పై సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మహిళా సాధికారత సిబ్బంది రోజా మాట్లాడుతూ మహిళా చట్టాలు మరియు మానవ అక్రమ రవాణా ఉమెన్ ఎంపవర్మెంట్ గురించి వివరించడం జరిగింది. తదనంతరం సాయంత్రం 4 గంటలకు ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో టోల్ ఫ్రీ నెంబర్ ల గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించి బాలికలు ఎదుర్కొంటున్న సమస్యలు భేటీ బచావో బేటి పడావో స్ఫూర్తితో పిల్లలందరూ చదువుకొని ఉన్నత స్థానానికి చేరుకోవాలని సూచించారు ఈ కార్యక్రమంలో మహిళా సాధికారత కేంద్రం కోఆర్డినేటర్ బి రోజా, నర్సింగ్ కాలేజ్ ప్రిన్సిపల్, అలాగే మహిళా శిశు సంక్షేమ శాఖ సిబ్బంది మరియు నర్సింగ్ కాలేజ్ సిబ్బంది విద్యార్థినిలు పాల్గొనడం జరిగింది.

## కేసీఆర్ నగర్‌లో సమస్యల పర్వం, 11న ధర్నాకు సిపిఎం పిలుపు

**తంగళ్ళపల్లి సెప్టెంబర్ 4: (ప్రజా జ్యోతి)**

తంగళ్ళపల్లి మండలం లోని కేసీఆర్ నగర్ కాలనీలో ప్రజలు అనేక సమస్యలతో నానా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు అందిన ఆనందం ఎక్కువకాలం నిలవక, త్రాగునీరు, రవాణా, డ్రైనేజీ, పారిశుధ్యం, వైద్య సదుపాయాల లేమితో ఇప్పుడు నరకయాతన పడుతున్నారని స్థానికులు ఆవేదన వ్యక్తం చేశారు.సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో కేసీఆర్ నగర్‌లో పర్యటించి ఇంటింటికి వెళ్లి ప్రజలతో మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ప్రజలు త్రాగునీటి కొరత కారణంగా వాటర్ ప్లాంట్ల వద్ద ఇరవై,ముప్పై రూపాయలు ఖర్చు పెట్టి నీళ్లు కొనుక్కోవాల్సి వస్తోందని, డ్రైనేజీ నీరు దిగువ ప్రాంతాల్లో నిల్వ ఉండడంతో దుర్వాసనతో బయటకు రావడం కష్టమైందని వాపోయారు. వైద్య సదుపాయాలు లేక అధిక ఖర్చులు భరించాల్సి వస్తోందని, పారిశుధ్యం లోపం వల్ల దోమలు వ్యాపించి తరచుగా రోగాల బారిన పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఖాళీ ఇళ్ల కేటాయింపు, పాముల సంచారం, వైకుంఠ రథం అందుబాటు లో లేకపోవడం వల్ల



చాలా ఇబ్బందులు పడుతున్నాం అన్నారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి మూషం రమేష్, మండల కార్యదర్శి రమేష్ చంద్ర శ్రీరాముల మాట్లాడుతూ ప్రజల సమస్యలను ప్రభుత్వం గమనించాలనీ, సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 11 న కలెక్టరేట్ వద్ద ధర్నా చేపడతామని ,కేసీఆర్ నగర్ ప్రజలు అందరూ పాల్గొని తమ హక్కుల కోసం గళమెత్తాలి అని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో గోవిందు లక్ష్మణ్, మూషం శంకర్, నల్ల శివాజీతో పాటు పలువురు యువకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## పైప్ లైన్ పనులను ప్రారంభించిన మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్

కాల్వ శ్రీరాంపూర్ ప్రజా జ్యోతి సెప్టెంబర్ 4



కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని గంగారం గ్రామంలో రూపాయలు నాలుగు లక్షలతో చేపట్టే పైప్ లైన్ పనులను మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్ గురువారం రోజున ప్రారంభించారు తాగునీటికి ఇబ్బందులు పడుతున్నామని గ్రామస్తులు ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణ రావు దృష్టికి తీసుకెళ్లగా స్పందించిన ఆయన కలెక్టర్ తో మాట్లాడి నాలుగు లక్షల రూపాయలు మంజూరు చేయించారు ఈ నిధులు మంజూరు చేయించిన ఎమ్మెల్యేకు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఈద సత్యనారాయణ రెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులు రమేష్ బద్రి ముసుకు మధు పాలకుర్తి పరశు రాములు చీర ఓదెలు ఆవుల రామన్న కొంకటి శ్రీకాంత్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## జాతీయస్థాయి కళా ఉత్సవ్ 2025 పోటీలకు ఎన్నిక

**చొప్పదండి, సెప్టెంబర్ 4(ప్రజా జ్యోతి):**



ఈనెల 2వ, 3వ తేదీల్లో నవోదయ విద్యాలయ సమితి హైదరాబాద్ రీజన్ ఆధ్వర్యంలో జవహర్ నవోదయ విద్యాలయ ఒంగోలు జిల్లా, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం లో రీజనల్ లెవెల్ కళా ఉత్సవ్ 2025 పోటీలకు చొప్పదండి జవహర్ నవోదయ విద్యాలయ నుండి ఇద్దరు విద్యార్థులు పాల్గొన్నారు. మాస్టారు గురునాథం వంశీ (పదవ తరగతి), ఎం. కార్తికేయ( తొమ్మిదవ తరగతి) విద్యార్థులు ఇండిజెనియస్ టాయ్స్ మేకింగ్ పోటీలలో పాల్గొన్నారు. వీరు క్లస్టర్ లెవెల్ కళా ఉత్సవ్ పోటీలలో సెలెక్ట్ అయి జవహర్ నవోదయ విద్యాలయ ఒంగోలు జిల్లాలో జరిగిన రీజినల్ కళా ఉత్సవ్ 2025 పోటీలలో మొదటి స్థానంలో నిలిచి జాతీయ స్థాయిలో ఢిల్లీలో జరుగు కళా ఉత్సవ్ 2025 పోటీలకు ఎన్నికయ్యారు.ఈ సందర్భంగా జాతీయస్థాయి పోటీలకు సెలెక్ట్ అయిన విద్యార్థులను, వారికి శిక్షణ ఇచ్చిన గోక నాగేశ్వరరావు ఆర్ట్ టీచర్ ని ఇన్చార్జి ప్రిన్సిపాల్ కె. బ్రహ్మానంద రెడ్డి, ఉపాధ్యాయులు ఉపాధ్యాయేతర సిబ్బంది అభినందించారు.

## మండల విద్యాధికారికి ఘన సన్మానం

కాల్వ శ్రీరాంపూర్ ప్రజా జ్యోతి సెప్టెంబర్ 4



కాల్వ శ్రీరాంపూర్ మండల విద్యాధికారి సిరిమల్లె మహేష్ ను ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ఉమ్మడి కరీంనగర్ జిల్లా మానవ హక్కుల పరిరక్షణ సమితి అధ్యక్షులు కల్లేపల్లి సాగర్ ముదిరాజ్ సంఘం అధ్యక్షులు రాణవేన శ్రీనివాస్ ఎస్సీ రిజర్వేషన్ పరిరక్షణ సమితి జిల్లా కార్యదర్శి చిలుముల రాకేష్ తాండ్ర అనిల్ లు గురువారం రోజున శాలువాలతో ఘనంగా సత్కరించి అభినందించారు

## యూరియా కోసం రైతుల ధర్నా

**కోనరావుపేట:సెప్టెంబర్.4(ప్రజా జ్యోతి)**



యూరియ కోసం రైతులు రోడ్డుపై ధర్నా చేశారు.ఆరుగలం కష్టపడి వేసిన వరి పంటకు యూరియ వేద్దామని నెలల తరబడి ఎదిరి చుసిన యూరియ దొరకడం లేదని వేసిన పంట వేసిన మాదిరిగానే ఉందని, యూరియ వేస్తేనే పైరు వేపుగా వస్తదని .రైతులు,యూరియ కోసం కోనరావుపేట మండలం మరిమడ్ల గ్రామంలో రైతులు రోడ్డెక్కి ధర్నా చేశారు. యూరియ కావాలని రైతులు రోడ్డుపైకి వచ్చి ధర్నా చేసే పరిస్థితి రావడం బాధాకరం అని,కాంగ్రెస్ రైతు ప్రభుత్వం అని చెప్పుకోవడం తప్ప రైతుల కోసం పట్టించుకోవడం లేదని ఆవేదన చెందారు.అనంతరం మండల వ్యవసాయ అధికారి సందీప్ కుమార్ మరిమడ్ల కు చేరుకుని రైతులకు యూరియ వచ్చేలా చూస్తామని ఎంత అవసరం ఉన్నదో తెలుసుకుని రైతులకు నచ్చజెప్పరూ ఇందులో మాజీ సర్పంచ్ మట్ల అశోక్,లక్కం భాస్కర్,నారాయణ రమేష్,రాజు, శ్రీనివాస్,వేణు రైతులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## గుంతలు పూడుస్తున్న గ్రామపంచాయతీ సిబ్బంది

**రాజన్న సిరిసిల్ల సెప్టెంబర్ 4 (ప్రజాజ్యోతి)**



మిషన్ భగీరథ పైప్ లైన్ల కోసం ఎల్లారెడ్డిపేట గ్రామంలోని సీసీ రోడ్లు అడ్డం పగలగొట్టి వదిలేశారు. దీంతో గత కొన్ని సంవత్సరాలుగా గ్రామస్తులు, ప్రజలు వాహనదారులు తీవ్ర ఇబ్బందులకు గురి అవుతు న్నారు గురువారం గ్రామపంచాయతీ ఈవో ఆధ్వర్యంలో గుంతలను సిబ్బందితో సిమెంటు కంకర మిక్స్ చేసి పూడ్చి వేశారు

## సిసి రోడ్డు పని ప్రారంభం

**కాలువ శ్రీరాంపూర్ ప్రజా జ్యోతి సెప్టెంబర్ 4**



కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని వెన్నంపల్లి గ్రామంలో చేపట్టే సీసీ రోడ్డు పనులను ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు గురువారం రోజున ప్రారంభించారు ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గా జన వీణ సదయ్య కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు మాజీ ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు

## నిమజ్జన ప్రదేశాన్ని సందర్శించిన సీపీ

**చొప్పదండి, సెప్టెంబర్ 4(ప్రజా జ్యోతి):**



చొప్పదండి మండల కేంద్రంలోని నవోదయ విద్యాలయం ఎదురుగా గల ఎస్సారెస్పీ కాలువ వద్ద ఏర్పాటు చేసిన గణేష్ నిమజ్జన ప్రాంతాన్ని గురువారం సీపీ గౌస్ ఆలం సందర్శించారు.ఈ సందర్భంగా సీపీ మాట్లాడతూ నిమజ్జనం సమయంలో ఎటువంటి అవాంఛనీయ సంఘట నలు,ప్రమాదాలు జరగకుండా ఏర్పాట్లు చేయాలని సూచించారు.విద్యుత్, రెవెన్యూ, మున్సిపల్, ఆరోగ్య శాఖ వారు ఒకరికొకరు సమన్వయం తో పని చెస్తూ వినాయక నిమజ్జనంలు ప్రశాంతంగా జరిగేటట్టు చూడాలని చెప్పారు. ఈకార్యక్రమంలో సీపీ వెంట చొప్పదండి సీఐ ప్రదీప్ కుమార్, మున్సిపల్ కమిషనర్ నాగరాజు, ఇతర శాఖల సిబ్బంది, పోలీసు సిబ్బంది ఉన్నారు.

## కేటీఆర్‌ను కలిసిన తాత, మనుమరాలు

**తంగళ్ళపల్లి సెప్టెంబర్ 4:(ప్రజాజ్యోతి)**



ప్యాక్స్ చైర్మన్ బండి దేవాదాస్, ఆయన మనవరాలు ఒకే రోజు పుట్టినరోజు సందర్భంగా దేవాదాస్ కుటుంబ సభ్యులు బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్‌ను కలిసి శుభాకాంక్షలు పంచుకున్నారు. దేవాదాస్, ఆయన మనవరాలికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన కేటీఆర్.

## గీర్వాణిలో ఉపాధ్యాయ దినోత్సవం వేడుకలు



**చొప్పదండి, సెప్టెంబర్ 4(ప్రజాజ్యోతి):** చొప్పదండి పట్టణంలోని గీర్వాణి పాఠశాలలో చైర్మన్ కొండ గంగయ్య ఆధ్వర్యంలో గురువారం ముందస్తు ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ మాట్లాడుతూ డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జన్మదినోత్సవాన్ని స్మరించుకొని ఉపాధ్యాయ దినోత్సవం జరుపుకుంటామని తెలిపారు. ఉపాధ్యాయులు అనేవారు దేశ భవిష్యత్తుకు, అజ్ఞానాన్ని తొలగించడంలో పునాది లాంటి వారని అన్నారు. తదుపరి విద్యార్థులందరూ ఉపాధ్యాయులందరిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కోఆర్డినేటర్ లు కోదూరి నాగరాజు, సిరిపురం శ్రీనివాస్ , పాఠశాల ప్రిన్సిపాల్ సొప్పరి ప్రతాప్, యోగ మాస్టర్ సత్తినేని శ్రీనివాస్ , వైస్ ప్రిన్సిపాల్, ఉపాధ్యాయ బృందం విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యార్థుల హృదయాలలో చిరస్థాయిగా నిలిచిపోతారు

**చొప్పదండి, సెప్టెంబర్ 4(ప్రజా జ్యోతి):**



చొప్పదండి జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులు కర్ర శ్రీధర్ రెడ్డి, ఉప్పు జలపతి పదోన్నతి పై బదిలీ సందర్భంగా గురువారం వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పాఠశాల శ్రేయోభిలాషి ఇప్పనపల్లి సాంబయ్య ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ ఉత్తమ సేవలు అందించిన వారే విద్యార్థుల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచి పోతారని అన్నారు. అంకితభావంతో పనిచేస్తూ విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దే ఉపాధ్యాయ వృత్తి గొప్పతనాన్ని కొనియాడారు. ప్రధానోపాధ్యాయులు వైద్యుల రాజిరెడ్డి మాట్లాడుతూ పదోన్నతి పై వెళ్లిన ఉపాధ్యాయులు పాఠశాల నుండి వెళ్లడం బాధాకరమే అయినా పదోన్నతి పై వెళ్లడం సంతోషించదగ్గ విషయమన్నారు. పదోన్నతి పొందిన ఉపాధ్యాయులు శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ సుసంపన్నమైన అభివృద్ధిని ఇచ్చేది, గురుశిష్య బంధాన్ని బలోపేతం చేసేది విద్య అని అన్నారు. జలపతి మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో కష్టపడి చదివి జీవితంలో ఉన్నత స్థానానికి ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# మాజీ ఎంపీపీ మాజీ సర్పంచులపై నిరసన తెలిపిన వ్యక్తి బైండోవర్

**కాల్వ శ్రీరాంపూర్ ప్రజా జ్యోతి సెప్టెంబర్ 4**



కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రానికి చెందిన ఇనుగల రాములు గత నెల 30న అంబేద్కర్ విగ్రహం సమీపంలో మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్ మాజీ సర్పంచ్ మాదాసి సతీషలు నా భూమిని నాకు కాకుండా వేరే వారికి దౌర్జన్యంగా మార్పిడి చేశారని ప్లకార్డుతో పరువుకు నష్టం వాటిల్ల విధంగా ఎలాంటి ఆధారం లేకుండా నిరసన వ్యక్తం చేశారు మాజీ సర్పంచ్ మాదాసి సతీష్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా ఎస్సై వెంకటేష్ విచారణ చేపట్టి తహసిల్దార్ పుల్లూరు జగదీశ్వర్ రావు ముందు బైండోవర్ గురువారం రోజున చేశారు ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ ఎవరైనా ఆధారాలు లేకుండా కించపరిచే విధంగా వ్యవహరించడం నేరమన్నారు.

# సింగరేణికి జాతీయ స్థాయి 5స్టార్ అవార్డు

### కేంద్ర మంత్రి చేతుల మీదుగా బహుమతి ప్రధానం

**గోదావరిఖని , సెప్టెంబర్ 4 (ప్రజాజ్యోతి)** జాతీయస్థాయిలో సింగరేణి 5స్టార్ రేటింగ్ అవార్డు పొందింది.సంస్థకు చెందిన 4గనులు 5స్టార్ రేటింగ్ అవార్డులు పొందాయి.పర్యావరణ హిత చర్యలు,సంక్షేమం,సౌకర్యాల కల్పనలో ఉత్తమ కంపెనీగా ఉన్న సింగరేణి సంస్థ గత ఆర్థిక సంవత్సరానికి జాతీయస్థాయిలో 4 బొగ్గు గనులకు ఫైవ్ స్టార్ రేటింగ్ ను సాధించి తన ప్రతిభను మరోసారి చాటుకుంది.ప్రతిష్ఠాత్మక ఫైవ్ స్టార్ రేటింగ్ అవార్డులను అందుకున్న గనులలో రామగుండం-3 ఏరియాకి చెందిన ఆర్ జి ఓ సి-1 ఎక్స్ టెన్షన్,ఇల్లందు ఏరియాకి చెందిన జే కే-5 ఓసి,భూగర్భగనుల్లో శ్రీరాంపూర్ ఏరియా ఆర్కే-6 గని,ఆర్కే న్యూటెక్ గనులు ఉన్నాయి.కాగా గురువారం ముంబయిలో జరిగిన అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమంలో కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి జి.కిషన్ రెడ్డి చేతుల మీదుగా సింగరేణి చైర్మన్ అండ్ ఎండీ ఎన్.బలరామ్ ఈ అవార్డులను అందుకున్నారు.కేంద్ర బొగ్గు మంత్రిత్వ శాఖ ప్రతీ ఏడాది దేశంలో అత్యుత్తమ గనులకు స్టార్ రేటింగ్ ను ఇస్తూ అత్యుత్తమ స్టార్ రేటు సాధించిన గనుల యాజమాన్యాలను అభినందిస్తూ అవార్డులను అందిస్తూ ఉంటుంది.ఈ ప్రక్రియను స్టార్ రేటింగ్ అంటారు.ఇలా స్టార్ రేటింగ్ ఇవ్వడం కోసం బొగ్గు గని పనితీరు,రక్షణ చర్యలు,నిర్వహణ,అక్కడ గల సౌకర్యాలు,పర్యావరణహిత చర్యలు,కార్మిక సంక్షేమం వంటి 84 అంశాలను పరిగణనలోనికి తీసుకుని మార్కులను కేటాయిస్తారు.జాతీయ స్థాయిలో ఉత్తమ ప్రమాణాలు నెలకొల్పి ఉన్న గనులలో పై 84 అంశాలను కేంద్ర బొగ్గు శాఖ నుండి వచ్చిన పరిశీలక బృందం వారు ప్రత్యక్షంగా పరిశీలించి మూల్యాంకనం జరుపుతారు.ప్రాథమిక మూల్యాంకనం తర్వాత వీటి నుండి అత్యుత్తమ గనులను ఎంపిక చేస్తారు.ఇలా




ఎంపిక చేసిన వాటిలో ఇంకా అత్యుత్తమమైన వాటిని మరో కమిటీ ద్వారా ఎంపిక చేస్తారు.100 మార్కుల్లో 91 కన్నా ఎక్కువ మార్కులు సాధించిన గనులకు ఫైవ్ స్టార్ రేటింగ్ ఇస్తారు.ఈ విధంగా సింగరేణి సంస్థలో ఈసారి 4గనులు ఫైవ్ స్టార్ రేటింగ్ సాధించాయి.ఈ గనుల నిర్వహణ,పర్యావరణ చర్యలు,సంక్షేమ కార్యక్రమాలు,ఉత్పత్తి సాంకేతికత వంటి అంశాలలో ఉత్తమ ప్రమాణాలు పాటిస్తున్నందు వల్లే ఈ అవార్డులు సాధించినట్లు చైర్మన్ ఎండీ ఎన్.బలరామ్ హర్షం వ్యక్తం చేశారు.ఆయా గనుల యాజమాన్యాలకు,కార్మికులకు అభినందనలు తెలిపారు.ఈ ఏడాది గతంలో ఎప్పుడూ లేని విధంగా 4గనులకు 5 స్టార్ రేటింగ్ లభించడంపై హర్షం వ్యక్తం చేశారు.ఇవే కాకుండా 14 గనులు100 కు 80 నుండి 90 మార్కులు సాధించి 4 స్టార్ రేటింగు ను అందుకోవటం విశేషం.20 గనులకు 3 స్టార్ రేటింగ్ లభించడం విశేషం.గతంలో కొన్ని గనులకు 2స్టార్ రేటింగ్ కూడా లభించగా ఈ సారి అన్ని గనులు కూడా తమ పనితీరును మెరుగుపరచుకుని 3 స్టార్ రేటింగ్ సాధించడం విశేషం.

## గంగమ్మ ఒడికి గణపయ్య

**కోనరావుపేట: సెప్టెంబర్.04(ప్రజాజ్యోతి)** నవరాత్రులు పూజలందుకున్న బొజ్జ గణపయ్య గురువారం గంగమ్మ ఒడికి చేరుకున్నాడు. కోనరావుపేట మండలం కొలనూరు లోని మార్గదర్శి విద్యానికేతన్ హైస్కూల్లో ఏర్పాటు చేసిన మట్టి వినాయకుడు తొమ్మిది రోజులు పాటు పూజలు అందుకొని గురువారం నిమజ్జనానికి తరలి వెళ్లాడు. విద్యార్థులు మేల తాళాలతో, నృత్యాలతో భక్తి శ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించి నిమజ్జనం చేశారు.



## ఆకట్టుకున్న రామకృష్ణ డిగ్రీ పీజీ కళాశాలల స్వాగతోత్సవ వేడుకలు

**కోరుట్ల సెప్టెంబర్ 04 ప్రజాజ్యోతి ప్రతినిధి**

కోరుట్ల పట్టణంలోని రామక్రిష్ణ డిగ్రీ, పిజి కళాశాల "లుమినా 2025" స్వాగతోత్సవ వేడుకలు ఉల్లాసంగా..ఉత్సాహంగా సాగాయి. కళాశాలలో తృతీయ, ద్వితీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థులు మొదటి సంవత్సర విద్యార్థులకు బుధవారం స్వాగతోత్సవ వేడుకలు "లుమినా 2025" ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థుల నృత్య ప్రదర్శనలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన కోరుట్ల మున్సిపల్ కమిషనర్ రవీందర్ మాట్లాడుతూ విద్యార్థులు తమ తల్లిదండ్రుల యొక్క ఆశయాలను నెరవేర్చే విధంగా జీవితంలో ముందుకు సాగాలని పేర్కొన్నారు. కళాశాల చైర్మన్ యాద రామకృష్ణ మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో ఉంటూ ఉన్నత విద్యను చదివి, సమాజంలో మార్పు తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ గాడిపెల్లి హరిప్రియ అంజయ్య గౌడ్, మాస్ట్రో జూనియర్ కళాశాల చైర్మన్ ఆకుల రాజేష్, ట్రస్మా అధ్యక్షులు, కేరళ హై స్కూల్ కరస్పాండెంట్ ఎంఏ భారీ, కళాశాల ప్రిన్సిపాల్ బెజ్జారపు ప్రవీణ్ కుమార్, అధ్యాపకులు అధిక సంఖ్యలో విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.



# సెప్టెంబర్ 10 నుంచి 100 శాతం
# ఎఫ్.ఆర్.ఎస్ ద్వారా హాజరు నమోదు

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**స్కావెంజర్ ను వినియోగించుకుని పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలి**

**ప్రతి పాఠశాలలో కనీసం 80% విద్యార్థులకు కనీస విద్యా ప్రమాణాలు అందాలి**

**విద్యా శాఖ పై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్**




**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ,(ప్రజాజ్యోతి), సెప్టెంబర్-04:**
సెప్టెంబర్ 10 నుంచి ప్రభుత్వ పాఠశాలల్లో 100 శాతం ఎఫ్.ఆర్.ఎస్ ద్వారా విద్యార్థులు , టీచర్ల హాజరు శాతం నమోదు చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.గురువారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో విద్యా శాఖ పై సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో టీచర్లు, విద్యార్థులు అందరూ తప్పనిసరిగా ఎఫ్.ఆర్.ఎస్ ద్వారా హాజరు నమోదు చేయాలని కలెక్టర్ తెలిపారు. విద్యార్థుల హాజరు కేవలం 60 నుంచి 65 మధ్యలో మాత్రమే ఉంటుందని, ఏదైనా సాంకేతిక సమస్యలు ఉంటే వెంటనే క్లియర్ చేసుకోవాలని అన్నారు.సెప్టెంబర్ 10 నుంచి విద్యార్థులు ఉపాధ్యాయుల హాజరు 100 శాతం ఎఫ్.ఆర్.ఎస్ ద్వారా జరగాలని దీనిని తాను స్వయంగా పర్యవేక్షిస్తానని కలెక్టర్ స్పష్టం చేశారు. పాఠశాలకు సంబంధించిన వివరాలను యూ.డి.ఐ.సి నందు ఎప్పటికప్పుడు అప్డేట్ చేయాలని అన్నారు. పాఠశాలలకు కేటాయించిన స్కావెంజర్ ను సమర్థవంతంగా వినియోగించుకుంటూ పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని, స్కావెంజర్ సంబంధించిన మూడు నెలలు జీవిత భత్యాల చెల్లించామని, పండగ ముందుగానే మరో 3 నెలల జీతం అందిస్తామని కలెక్టర్ తెలిపారు. భారీ వర్షాలు కురిసిన నేపథ్యంలో ప్రస్తుతం అంటూ వ్యాధులు , సీజనల్ వ్యాధులు అధికంగా వ్యాప్తి చెందే అవకాశం ఉందని , పిల్లలకు అందించే ఆహారం పాఠశాల పారిశుధ్య నిర్వహణ పట్ల అప్రమత్తంగా ఉండాలని అన్నారు. రాబోయే 5 సంవత్సరాలలో ఎటువంటి అవసరం రాకుండా ప్రభుత్వ పాఠశాలలో అవసరమైన వసతుల కల్పనకు ప్రతిపాదనలు ఇంజనీరింగ్ అధికారులతో సమయం చేసుకుంటూ తయారు చేయాలని అన్నారు. విద్యార్థులకు నిర్వహించిన బేస్ లైన్ పరీక్షల్లో వచ్చిన ఫలితాలను పరిశీలించి విద్యా ప్రమాణాలు పెరిగేందుకు కృషి చేయాలని అన్నారు. ప్రస్తుత సంవత్సరం నిర్దేశించుకున్న అకాడమిక్ లక్ష్యాలను ఏ విధంగా పూర్తి చేయాలో స్పష్టమైన ప్రణాళిక తయారు చేసుకోవాలని అన్నారు.ప్రస్తుత విద్యా సంవత్సరంలో ప్రతి ప్రభుత్వ పాఠశాలలో కనీసం 80% విద్యార్థులకు విద్యా ప్రమాణాలు ఉండేలా చూడాలని కలెక్టర్ తెలిపారు. పాఠ్యాంశాల బోధనలో బెస్ట్ టిఎల్ఎం ఫాలో చేయాలని అన్నారు.పిల్లలు చదవడం తో పాటు చదివింది అర్థం చేసుకునేలా చూడాలని, పిల్లల గ్రహణ శక్తి పెంచేందుకు ఉపాధ్యాయులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, పిల్లల పదజాలం పెరిగేలా చూడాలని అన్నారు. కాంప్లెక్స్ సమావేశాల్లో వచ్చే సూచనలు సలహాలను క్రోడీకరిస్తూ రాబోయే 2 నెలల కాలంలో సాధించాల్సిన లక్ష్యాలను నిర్దేశించుకోవాలని కలెక్టర్ సూచించారు. మన పాఠశాలల్లో అందే విద్యా ప్రమాణాల పురోగతి రెగ్యులర్ గా పరీక్షించాలని అన్నారు .ఈ సమావేశంలో ఎస్ ఓ షేక్, మండల విద్యాశాఖ అధికారులు , హెడ్మాస్టర్లు సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఊరువాడ ప్రజల చల్లంగా చూడు గణేశుడా

**ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణ రావు**



**కాల్వ శ్రీరాంపూర్ ప్రజా జ్యోతి సెప్టెంబర్ 4**
కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని వెన్నంపల్లి గ్రామంలో గల వినాయకుని వద్ద ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు గురువారం రోజున ప్రత్యేక పూజలు చేపట్టారు ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గా జన వేణ సదయ్య మాజీ ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## ఉత్తమ ఉపాధ్యాయుడుగా గుర్రాల సుధాకర్..



**మెట్ పల్లి ప్రతినిధి, సెప్టెంబర్ 4, ప్రజా జ్యోతి :**
డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ జయంతి సందర్భంగా నిర్వహించిన ఉపాధ్యాయ దినోత్సవంలో పట్టణానికి చెందిన గుర్రాల సుధాకర్ ఉత్తమ ఉపాధ్యాయుడుగా అవార్డును అందుకున్నారు. మల్లాపూర్ మండలం ఫ్యాక్టరీ చిట్టాపూర్ జిల్లా పరిషత్ హై స్కూల్ లో స్కూల్ అసిస్టెంట్, గణిత శాస్త్ర ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న గుర్రాల సుధాకర్ కు మండల వనరుల కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో మండల విద్యాధికారి కే. దామోదర్ రెడ్డి సన్మానించి అవార్డును అందజేశారు. ఉత్తమ ఉపాధ్యాయుడిగా సుధాకర్ అవార్డును అందుకోవడం పట్ల మెట్పల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల 1992, 1993 పదవతరగతి విద్యార్థులు అభినందనలు, శుభాకాంక్షలు తెలుపుతూ, సంబరాలు జరుపుకున్నారు.

## బ్రూక్లిన్ గ్రామర్ హైస్కూల్లో నవరాత్రి ఉత్సవాలు

**మెట్ పల్లి,సెప్టెంబర్ 4, ప్రజా జ్యోతి :**
వినాయక నవరాత్రి ఉత్సవాలు అనంగానే ప్రతి పల్లెలో పట్టణాల్లో యువత ఒక గ్రూపుగా ఏర్పడి మండపములు ఏర్పరచుకొని వినాయకుని ప్రతిమ ఏర్పాటు చేసి పూజలు నిర్వహిస్తారు. కానీ జగిత్యాల జిల్లా మెట్ పల్లి పట్టణానికి చెందిన బ్రూక్లిన్ గ్రామర్ హైస్కూల్లో ప్రతి ఏటా వినాయకుని ప్రతిష్టించి ఘనంగా పూజలు నిర్వహిస్తారు. నవరాత్రి ఉత్సవాల భాగంగానే విద్యార్థుల అందరికీ అన్నప్రసాదనం అందించారు. ఈ కార్యక్రమంలో బ్రూక్లిన్ గ్రామర్ హై స్కూల్ ప్రిన్సిపల్ బుర్ర ప్రసాద్ గౌడ్, జయశ్రీ, ఉపాధ్యాయుల బృందం విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులకు సన్మానం



**చొప్పదండి, సెప్టెంబర్ 4(ప్రజాజ్యోతి):**
చొప్పదండి లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో గురువారం స్థానిక జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల లో జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా 18 మంది ఉపాధ్యాయులను అభినందించి సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో క్లబ్ రీజియన్ చైర్మన్ జితేందర్, ప్రధానోపాధ్యాయుడు జంగం శ్రీనివాస్, క్లబ్ అధ్యక్షులు తొడుపునూరి సత్యనారాయణజోన్ చైర్మన్ చింతల రవి, సెక్రటరీ సిరిపురం రాజు, ఎడ్యుకేషన్ ట్రస్ట్ చైర్మన్, డిస్ట్రిక్ట్ కో ఆర్డినేటర్ పెద్ది లక్ష్మీకాంతం, సభ్యులు గొల్లపల్లి నరేష్, తాటిపెల్లి శివ, ఉపాధ్యాయ బృందం, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## సెప్టెంబర్ 09న జాబ్ మేళా నిర్వహణ

**జిల్లా ఉపాధి అధికారి వై.తిరుపతిరావు**

**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి (ప్రజాజ్యోతి), సెప్టెంబర్ -04:**
జిల్లాలోని నిరుద్యోగ యువకులకు కరీంనగర్ లోని లోని మెరీనా పెయింట్స్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ లో లో ఉద్యోగాలు కల్పించుటకు సెప్టెంబర్ 09న మంగళవారం రోజున సమీకృత జిల్లా కలెక్టరేట్లో రూమ్ నెంబర్ 225 నందు జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి అధికారి వై. తిరుపతి రావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.మెరీనా పెయింట్స్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ కరీంనగర్ లో అడ్మినిస్ట్రేటివ్ వింగ్, సేల్స్ వింగ్ ప్రొడక్షన్ వింగ్, క్వాలిటీ కంట్రోల్ వింగ్ లో పోస్ట్ లు ఖాళీలు ఉన్నాయని, పోస్టులకు పదవ తరగతి, ఇంటర్ , డిగ్రీ, జిఎన్ఎం, బీటెక్ ఎంబీఏ ఐటిఐ డిప్లమా ఉత్తీర్ణత సాధించిన వారు అర్హులని, వీరి వయస్సు 18 నుంచి 44 లోపు ఉండాలని తెలిపారు. ఆసక్తి ఉన్నవారు సెప్టెంబర్ 09న ఉదయం 11 గంటల సర్టిఫికేట్స్ జిరాక్స్ లతో సమీకృత జిల్లా కలెక్టరేట్ కు వచ్చి తమ పేరు నమోదు చేసుకోవాలని, మరిన్ని వివరాలకు 9493472412, 8985336947, 8121262441 నందు సంప్రదించాలని జిల్లా ఉపాధి అధికారి వై.తిరుపతిరావు ఆ ప్రకటనలో తెలిపారు.

## నేత్ర, అవయవ దానాలతో పునర్జన్మ

**రామగిరిలో జరిగిన 25వ జాతీయ నేత్రదాన పక్షోత్సవాలు**




**రామగిరి, సెప్టెంబర్ 04 (ప్రజాజ్యోతి) :**
25వ జాతీయ నేత్రదాన పక్షోత్సవాల సందర్భంగా సదాశయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రామగిరి ఎంవీటీసీ ఏపీఏలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కంపెనీ ఉద్యోగులు, కాంట్రాక్టు సిబ్బంది, గ్రాడ్యుయేట్ ట్రైనీ అప్రెంటీసులకు నేత్రదానం, అవయవదానల అవసరాన్ని వివరించారు. ఫౌండేషన్ గౌరవాధ్యక్షులు రమేష్, ప్రధాన కార్యదర్శి లింగమూర్తి నేత్రదానం వల్ల సమాజానికి కలిగే మేలును వివరించారు. ఈ సందర్భంగా మేనేజర్ సుజిత్ మాట్లాడుతూ, అవయవ దానం ద్వారా మరణించిన తర్వాత కూడా మన అవయవాలు ఇతరులకు పునర్జన్మ ఇస్తాయనీ, కళ్ళు దానం చేస్తే మరొకరు ఈ ప్రపంచాన్ని చూడగలుగుతారనీ, అందరూ అవయవ దానానికి ముందుకు రావాలన్నారు. విటీసీ మేనేజర్ సుజిత్, ఏటీఓ అనంతుల శ్రీనివాస్, ఇన్స్ట్రక్టర్లు నాగేల్లి సాంబయ్య, మార్త వీరన్న పాల్గొన్నారు.

## కోల్ ఇండియా స్థాయిలో రాణించాలి

**- ఆర్జీ-3, ఏపీఏ జీఎంలు**



**రామగిరి, సెప్టెంబర్ 04 (ప్రజాజ్యోతి) :**
సింగరేణి ఉద్యోగులు ప్రతిభను నిరూపించి కోల్ ఇండియా స్థాయిలో కీర్తి పతాకాన్ని ఎగురవేయాలని రామగుండం-3 ఏరియా జీఎం నరేంద్ర సుధాకర రావు, అడ్రియాల ఏరియా జీఎం కొలిపాక నాగేశ్వరరావు అన్నారు. రామగుండం-3, అడ్రియాల ప్రాజెక్ట్ వర్క్ పీపుల్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 2025-26 వార్షిక క్రీడా పోటీలు గురువారం స్థానిక రాణి రుద్రమదేవి క్రీడా ప్రాంగణంలోని సిఇఆర్ క్లబ్‌లో ప్రారంభమయ్యాయి. చెస్, క్యారమ్ పోటీలను జీఎంలు ప్రారంభించి క్రీడలకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉద్యోగుల సంక్షేమంలో భాగంగానే క్రీడలకు ప్రాధాన్యం ఇస్తున్నామని, అన్ని వసతులు కల్పిస్తున్నామని తెలిపారు. క్రీడాకారులు క్రీడాస్ఫూర్తితో ఆడి జాతీయ స్థాయిలో సింగరేణి పేరును మరింతగా నిలబెట్టాలని పిలుపునిచ్చారు. అనంతరం క్రీడల్లో పాల్గొనే కెప్టెన్లను పరిచయం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో సంఘాల నాయకులు వై.వి.రావు, ఎం.రామచంద్ర రెడ్డి, కోట రవీందర్ రెడ్డి, అధికారులు సంఘ ప్రతినిధి గ్రంధి శ్రీనివాస్, ఎస్వోటుజీఎం ఎం.రామ్మోహన్, పర్సనల్ విభాగాధిపతి బి.సుదర్శనం, గౌరవ కార్యదర్శి సాయి స్వరూప్, క్రీడల సమన్వయకర్త జవ్వాజి అంజయ్య, మహిళా ప్రతినిధి మమతతో పాటు పలువురు అధికారులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

## జిఎస్టీ స్లాబుల తగ్గింపుతో పేదలపై తగ్గిన పన్నులభారం

**-మోదీ చిత్రపటానికి బిజెపి క్షీరాభిషేకం**



**పెద్దపల్లి జిల్లా(ప్రతినిధి,(ప్రజా జ్యోతి), సెప్టెంబర్04:**
వస్తు సేవల పన్నుల స్లాబులను తగ్గిస్తూ ప్రధాని నరేంద్రమోదీ తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతిస్తున్నట్లు భారతీయ జనతా పార్టీ మండల, పట్టణ అధ్యక్షులు వేల్పుల రమేష్, పెంజర్ల రాకేష్ అన్నారు. 12, 18 స్లాబుల తొలగింపుతో గురువారం నాడు ప్రధాని నరేంద్రమోదీ చిత్రపటానికి బిజెపి శ్రేణులు క్షీరాభిశేకం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇరువురు మాట్లాడుతూ, కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ అధ్యక్షతన న్యూఢిల్లీలో చేపట్టిన జిఎస్‌టి కౌన్సిల్ సమావేశంలో పాలఉత్పత్తుల నుండి ఆటోమొబైల్స్ వరకు జీఎస్టీ ధరలపై కీలక నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. రోజువారీ వినియోగ వస్తువులపై పన్నురేట్లను తగ్గించడానికి వస్తు సేవలపన్ను సవరణలపై కూడా కీలక నిర్ణయం ప్రకటించారని అన్నారు. జిఎస్టీ సంస్కరణలను తెచ్చి పేద, మధ్యతరగతి ప్రజల జీవితాల్లో దీపావళి వెలుగులు తెచ్చారని ఆనందం వ్యక్తం చేశారు. నిత్యవసర వస్తువులపై కేవలం 5శాతం సేవాపన్నులు విధించడం చారిత్రక నిర్ణయమన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు తంగేడ రాజేశ్వరరావు, పోల్సాని సంపత్ రావు, పట్టణ ప్రధాన కార్యదర్శి గుడ్ల సతీష్, బోలోవేన సురేందర్, మండల ప్రధానకార్యదర్శి మామిడి ఉమేష్, బొడ్డుపల్లి కుమార్, ముంజ రాజేంద్రప్రసాద్, బొడ్డుపల్లి అంజి, కుక్క అంజి, షిండే శివసాయి, బండారి శ్రీకాంత్, నవీన్, కలవేన అంజి, దేవేందర్, పోతుల సంజీవ్, మధు ప్రశాంత్, రమేష్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## పెండింగ్ భూ సేకరణ త్వరితగతిన పూర్తి చేయాలి- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**-సింగరేణి భూ సేకరణ పై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్**





**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,(ప్రజా జ్యోతి), సెప్టెంబర్-04:**
సింగరేణి మైనింగ్ సంబంధించి పెండింగ్ భూ సేకరణ త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. గురువారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో సింగరేణి భూ సేకరణ పై సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, రామగిరి మండలం బుధవారం పేట గ్రామంలో సింగరేణి ఆర్ జి 2 ఓపెన్ కాస్ట్ మైనింగ్ కోసం 86 ఎకరాలు సేకరించాల్సి ఉండగా 76 ఎకరాలకు అవార్డు పాస్ చేయడం జరిగిందని, మిగిలిన 10 ఎకరాలకు 10 రోజులలో అవార్డు పాస్ చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఆర్జి 3 సంబంధించి లద్నాపూర్ గ్రామంలో పోచమ్మ ఆలయ పనులు సెప్టెంబర్ 10 నాటికి పూర్తి చేయాలని అన్నారు. ఆర్జి 2 పరిధిలో పెద్దంపేట గ్రామంలో ఎకరం భూమికి పరిహారం, అందులో ఉన్న నిర్మాణాలకు సైతం పరిహారం ఆదేలా చూడాలని అన్నారు.ఆర్జి 1 పరిధిలో సుందిళ్ల గ్రామంలో సింగరేణి లీజ్ భూమి ఉన్న రైతులకు పరిహారం త్వరగా రిలీజ్ చేయించాలని అన్నారు . ఈ సమావేశంలో మంథని రెవెన్యూ డివిజన్ అధికారి సురేష్, భూసేకరణ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్, సింగరేణి ఆర్జి 1, ఆర్జి 2,ఆర్జి 3 మేనేజర్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రోగ్రెసివ్ రికగ్నైజ్డ్ టీచర్స్ యూనియన్ వీర్నపల్లి మండల శాఖ ఎన్నికలు



**వీర్నపల్లి సెప్టెంబర్ 4 (ప్రజా జ్యోతి ):**
వీర్నపల్లి మండల ప్రోగ్రెసివ్ రికగ్నైజ్ టీచర్స్ యూనియన్ ఎన్నికలు గురువారం నిర్వహించారు మండల అధ్యక్షులు గా కనకరాజు %బూా% ( ఆంగ్లము ),ప్రధాన కార్యదర్శి గా శ్రావణ్ కుమార్ కంచర్ల, మహిళా ఉపాధ్యక్షులుగా శనిగరపు అనూష (పీజీటీ) ఎకనామిక్స్ మోడల్ స్కూల్, మహిళా కార్యదర్శి గా నిమ్మనేని కవిత %బూా% గర్జనపల్లి ఎన్నిక కావడం జరిగింది ఈ కార్యక్రమానికి ఎన్నికల అధికారిగా పి ఆర్ టి యు టి ఎస్ రాజన్న సిరిసిల్ల ఉపాధ్యక్షులు షేక్ బాబు, ఎల్లారెడ్డిపేట మండలం అధ్యక్షులు గరుగుల కృష్ణ హరి వ్యవహరించారు ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి షేక్ బాబు మాట్లాడుతూ నూతన పెన్షన్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు పరచాలని ఉపాధ్యాయులందరికీ హెల్త్ కార్డులు జారీ చేయాలని ప్రభుత్వాన్ని కోరారు ఈ కార్యక్రమంలో పూర్ణచందర్, భగవాన్, భూమేష్, గోలి ఆనంద్, జయరాం, తిరుపతి,ప్రభాకర్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# స్థానిక ఎన్నికల బరిలోకి యువత

**- సంప్రదాయ రాజకీయాలకు సవాల్- గ్రామ ప్రజల్లో సానుకూల వాతావరణం**

**- యువ అభ్యర్థులపై గ్రామ ప్రజల్లో ఆశలు- స్వతంత్ర అభ్యర్థులుగా బరిలో**



**రామగిరి, సెప్టెంబర్ 04 (ప్రజాజ్యోతి) :**
రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో యువత ప్రధాన భూమిక పోషించనున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో రోజువారీ సమస్యలతో పాటు అభివృద్ధి లోటుపాట్లపై స్పష్టమైన అవగాహన కలిగిన విద్యావంతులైన యువకులు పెద్ద ఎత్తున బరిలోకి దిగేందుకు సన్నాహాలు చేస్తున్నారు. మండలంలోని పలు గ్రామాల్లో ఇప్పటికే యువత రాజకీయ చైతన్యం పెంపొందించుకుంటూ, ప్రజల సమస్యలు %-% తాగునీటి ఇబ్బందులు, రోడ్ల దుస్థితి, పంచాయతీ నిధుల వినియోగం, నిరుద్యోగం, రైతుల సమస్యలు మొదలైన అంశాలను సవివరంగా అధ్యయనం చేస్తున్నారు. ఈసారి కేవలం ఓటర్లుగానే కాకుండా నాయకత్వం వహించే స్థాయిలో ముందుకు రావాలని వారి సంకల్పం. ఇప్పటి వరకు స్థానిక ఎన్నికలు ఎక్కువగా సంప్రదాయ రాజకీయ నాయకుల చుట్టూ తిరిగినా, ఈసారి యువత పోటీ చేస్తే కొత్త వాతావరణం ఏర్పడే అవకాశముందని గ్రామాల్లో చర్చ జరుగుతోంది. అధికార, ప్రతిపక్ష పార్టీల అభ్యర్థులతో సమానంగా స్వతంత్ర అభ్యర్థులుగా కూడా పోటీ చేయడానికి కొంతమంది యువకులు సిద్ధమవుతున్నారు. గ్రామ ప్రజలలో కూడా యువ అభ్యర్థుల పట్ల సానుకూల వాతావరణం కనిపిస్తోంది. "గ్రామ సమస్యలు మాకు బాగా తెలుసు, వాటి పరిష్కారమే మా లక్ష్యం" అని కొంతమంది యువకులు ఇప్పటికే జనంలోకి వెళ్ళి తమ అభిప్రాయాన్ని తెలియజేస్తున్నారు. రాబోయే ఎన్నికల్లో యువత విజయం సాధిస్తే గ్రామ పాలనలో కొత్త ఆవిష్కరణలు, పారదర్శకత పెరిగే అవకాశముందని స్థానిక మేధావులు అభిప్రాయపడుతున్నారు.

# గణనాధుని ఆశీస్సులు అందరిపై కురవాలని ఆకాంక్షిస్తూ ప్రత్యేక పూజలు

**హుజురాబాద్ 21 వార్డులో లింగం పూజలు ఘనంగా**

**21వ వార్డు వినాయక యూత్ ఆధ్వర్యంలో**



**హుజురాబాద్ సెప్టెంబర్ 04 (ప్రజా జ్యోతి):** హుజురాబాద్ మున్సిపాలిటీ 21వ వార్డులో బుధవారం సాయంత్రం వినాయక యూత్ ఆధ్వర్యంలో ఘనంగా లింగ పూజ కార్యక్రమం విజయ వంతంగా నిర్వహించబడింది. 21వ వార్డు స్థానిక ప్రజలు భారీ సంఖ్యలో చేరి ఆధ్యాత్మిక వాతావరణాన్ని మరింత భక్తిమయంగా తీర్చిదిద్దారు. పూజలో పాల్గొన్న భక్తులు గణనాధుని ఆశీస్సులు అందరిపై కురలాలని ఆకాంక్షిస్తూ, ప్రత్యేక పూజా విధానాలతో లింగానికి సేవలు నిర్వహించారు. వినాయక యూత్ సభ్యులు సమగ్రంగా ఏర్పాట్లను చూసి, కార్యక్రమాన్ని సక్రమంగా నిర్వహించడానికి ప్రతిఅంశాన్నీ జాగ్రత్తగా చూసుకున్నారు. స్థానికులు ఈ పూజ ద్వారా భక్తి పరంపరలను కొనసాగించడం, సామూహిక మిళిత భావాన్ని పెంపొందించడం వంటి విలువలలో ఒక కీలక ఘట్టం సృష్టించబడిందనిపేర్కొన్నారు. ఈ కార్యక్రమం గణనాధుని ఆత్మీయ ఆశీర్వాదంతోమరింత స్ఫూర్తిదాయకంగా మారింది. ఈ కార్యక్రమంలో జంపాల పద్మ, గండె స్వరూప, బీమోజు శ్రావణి, ఇప్పకాయల రాణి, సింధు, భవ్యశ్రీ, బండ శారద, భీమోజు శ్రావణి, రాజమణి, జంపాల హారిక, సిరి చందన, నవ్య, లక్ష్మి, రమ, సరోజ, లక్ష్మి, నర్మద, శారద, శ్రీలత, వెన్నెల, సరోజన, శారద, రాజేశ్వరి, స్వప్న, సాత్విక, లలిత, ఉమాదేవి, రమ్య, ధనలక్ష్మి, రాజేశ్వరి, హేమలత, కృష్ణ వేణి తదితరులు పాల్గొని భక్తి శ్రద్ధలతో లింగం పూజను విజయవంతం చేయడం జరిగింది.

# విద్యార్థి ఉన్నత శిఖరాలను అధిరోహిస్తే ఉపాధ్యాయుడి ఆనందానికి అవధులు ఉండవు

**మండల విద్యాధికారి సిరిమల మహేష్**




**కాల్వశ్రీరాంపూర్ ప్రజా జ్యోతి సెప్టెంబర్ 4:** చదువు నేర్చుకునే విద్యార్థి ప్రయోజకుడై ఉన్నత శిఖరాలను అధిరోహిస్తే విద్యాబోధన చేసిన గురువైన ఉపాధ్యాయుడి ఆనందానికి అవధులు ఉండవని మండల విద్యాధికారి మహేష్ అన్నారు కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని పెగడపల్లి గ్రామంలో గల సన్ షైన్ పాఠశాలలో ఉపాధ్యాయ దినోత్సవ కార్యక్రమాన్ని పాఠశాల కరస్పాండెంట్ సయ్యద్ న సిర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు మండల విద్యాధికారి తిరుమల మహేష్ ను ఉపాధ్యాయులను విద్యార్థులు శాలువాలతో ఘనంగా సత్కరించారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు నిహారిక మమత అంజుమ్ జెన్ని సుప్రియ సుమలత అభిలాష మహాలక్ష్మి విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# వినాయకనగర్ లో కుంకుమ పూజ, అన్నదానం



**చొప్పదండి, సెప్టెంబర్ 4(ప్రజా జ్యోతి):** చొప్పదండి పట్టణం నాలుగో వార్డ్, వినాయక నగర్ లో 39 వ గణేష్ నవరాత్రులను పురస్కరించుకొని మండపం వద్ద మహిళలు భక్తిశ్రద్ధలతో గురువారం కుంకుమ పూజ నిర్వహించారు. అనంతరం నిర్వాహకులు అన్నదాన కార్యక్రమం చేపట్టారు. పూజలో పాల్గొన్న మహిళలకు చిరు కానుకగా ప్లేట్లను అందించి సన్మానించారు. ఈ కార్యక్రమంలో వార్డు మాజీ కౌన్సిలర్లు చేపూరి హేమా సత్యనారాయణ, బిజిలి అనిత, మండప నిర్వాహకులు మెరుగు ఓదెలు, ఆదెపు మహేందర్, ఇప్పనపల్లి రాజేశం, గుర్రం ఆనంద్ రెడ్డి, పరకాల లక్ష్మీనారాయణ, మామిడాల రాజు ,కోమాకుల శంకరయ్య, తాడిగొప్పుల రాజు, అడిగోప్పల రాములు, కొక్కుల మల్లేశం, మిట్టపల్లి బుచ్చయ్య, దూస స్వామి, కిరణ్ ,నరేష్, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్యవైశ్య సంఘం వినాయకుని మంటపం వద్ద 108 రకాల నైవేద్యాలు



**కొనరావుపేట: సెప్టెంబర్.4(ప్రజా జ్యోతి):** మండల కేంద్రంలోని ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ని వినాయక మండపం లో కొలువుదీరిన వినాయకుడికి గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా 8వ రోజు సందర్భంగా 108 రకాల నైవేద్యాలు సమర్పించారు. ఇందులో భాగంగా లక్ష గరక పూజ నిర్వహించారు ఈ ప్రత్యేక పూజ కార్యక్రమం భక్తులను విశేషంగా ఆకట్టుకుంది. ఈ సందర్భంగా భక్తులు పెద్ద ఎత్తున ఆలయానికి తరలివచ్చి గణనాథుని దర్శించుకున్నారు. అనంతరం తీర్థప్రసాదాలు స్వీకరించారు ఈ కార్యక్రమంలో ఆలయ పూజారి మరియు మహిళలు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# గణపయ్యకు దీపాలంకరణ



**కోనరావుపేట: సెప్టెంబర్.04(ప్రజా జ్యోతి):** గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా కోనరావుపేట మండలం ధర్మారం గ్రామంలో లయన్స్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన బొజ్జ గణపయ్యకు మహిళలు దీపాలంకరణ చేశారు సందర్భంగా గణనాథునికి కుంకుమ పూజలతో పాటు ప్రత్యేక పూజలు నిర్వహించి దీపాలంకరణ చేశారు దీపాలంకరణ కార్యక్రమం భక్తులను విశేషంగా ఆకట్టుకుంది ఈ సందర్భంగా భక్తులు పెద్ద ఎత్తున ఆలయానికి తరలివచ్చి గణనాథున్ని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

# ఎమ్మెల్యే చొప్పదండి పర్యటన



**చొప్పదండి, సెప్టెంబర్ 4(ప్రజా జ్యోతి):** చొప్పదండి ఎస్సారెస్పీ కెనాల్ వద్ద శుక్రవారం జరగనున్న వినాయక నిమజ్జనానికి సంబంధించిన ఏర్పాట్లను స్థానిక నాయకులు, అధికారులతో కలిసి చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం గురువారం పరిశీలించారు. అనంతరం 1వ వార్డులో ఏర్పాటు చేసిన హైమాస్ లైట్లను ప్రారంభించి, మాజీ ఎంపిపి వల్లాల కృష్ణహరి తల్లి మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించడంతో పాటు పట్టణంలో ఇటీవల మరణించిన పలు కుటుంబాలను ఓదార్చి ఆర్థిక సహాయం అందించారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# రైతులు ఆందోళనకు గురికావద్దు

**ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం**



**చొప్పదండి, సెప్టెంబర్ 4(ప్రజా జ్యోతి):** చొప్పదండి నియోజకవర్గంలోని రైతులెవ్వరు అధైర్యపడవద్దని, ఆందోళనకు గురి కావద్దని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అన్నారు. నియోజకవర్గం పరిధిలోని సహకార సంఘాలను ఎమ్మెల్యే గురువారం సందర్శించి రైతుల సమస్యలను తెలుసుకున్నారు. యూరియా కొరతతో ఇబ్బంది పడుతున్నట్లు, సరిపడా యూరియాను సరఫరా చేసి ఆదుకోవాలని రైతులు ఎమ్మెల్యేని కోరారు. ఈ సందర్భంగా రైతులకు అవసరమైన యూరియాను సరఫరా చేస్తామని ఎమ్మెల్యే భరోసా ఇచ్చారు.

# బాధితులకు బాసటగా సిమెంట్ కుర్చీలు




**కొనరావుపేట: సెప్టెంబర్.04(ప్రజా జ్యోతి):** బాధితులకు బాసటగా సిమెంట్ కుర్చీలు అందజేశారు. కోనరావుపేట మండల పోలీస్ స్టేషన్ కు చేయూత ఫౌండేషన్ బానోత్ నరేష్ నాయక్ బాధితులకు బాసటగా సిమెంట్ కుర్చీలు అందించారు. నిత్యము మండల ప్రజలు వారి వారి సమస్యలపై కోనరావుపేట పోలీస్ స్టేషన్ కు వచ్చి సమస్యలను తెలియజేస్తూ,ఫిర్యాదులు ఇచ్చే క్రమంలో బాధితులకు కూర్చోవడానికి పోలీస్ స్టేషన్ లో చేయూత ఫౌండేషన్ మరియు లైవ్ రాష్ట్ర ఇంచార్జ్ నరేష్ నాయక్ ఆధ్వర్యంలో స్థానిక పోలీస్ స్టేషన్ కు నాలుగు సిమెంట్ కుర్చీలను అందజేశారు.ఫిర్యాదుదారులు బాధితులు చేయూత ఫౌండేషన్ మరియు బానోత్ నరేష్ నాయక్ కు కృతజ్ఞతలు తెలిపారు.

## తాత వైద్యుల సేవలు ఎలా ఉన్నాయి

**- జిల్లా పాలనాధికారి ప్రమేలా సత్పతి**

**- దేశరాజ్ పల్లి జడ్పీహెచ్ఎస్, పల్లె దవఖాన తనిఖీ**





**రామడుగు, సెప్టెంబర్ 4(ప్రజా జ్యోతి):** తాత వైద్యుల సేవలు ఎలా ఉన్నాయి....? అని జిల్లా పాలనాధికారి ప్రమేలా సత్పతి ఓ వృద్ధుని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రామడుగు మండలం దేశరాజు పల్లి గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలను, పల్లె దవాఖాలను గురువారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలోని ఓపీ ల వివరాలు,ఆయుష్మాన్ భారత్ రిజిస్ట్రేషన్లు,ఆరోగ్య మహిళ వైద్య పరీక్షల రిజిస్టార్ ను పరిశీలించారు.సీజనల్ వ్యాధుల పట్ల వైద్యులు అప్రపత్తంగా ఉండాలని ఆదేశించారు.పల్లెల్లో బీపీ షుగర్ వంటి వ్యాధులు ఉన్న వారి వివరాలు సేకరించి ఉచిత మందులను ప్రతినెల అందజేయాలని సూచించారు. అలాగే స్థానికంగా ఉన్న జడ్పీహెచ్ఎస్ పాఠశాలను పరిశీలించారు. ఈ సందర్భంగా పాఠశాల గదిలోకి వెళ్లి పాఠాలను విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో బోధించాలని ఉపాధ్యాయులను సూచించారు.పాఠశాలలోని అన్ని తరగతి గదులను వినియోగంలోకి తీసుకురావాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి వెంకటరమణ,ఎమ్మార్వో రాజేశ్వరి,సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## మాదకద్రవ్యాల నివారణకు యువత పాటుపడాలి



**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ,,(ప్రజా జ్యోతి) సెప్టెంబర్04:** మాదక ద్రవ్యాల నివారణకు ప్రతి ఒక్కరు తమవంతుగా పాటుపడితేనే రానున్న రోజుల్లో డ్రగ్స్ మహమ్మారిని కూకటివేళ్ళతో నివారించగలమని నశాముక్త్ భారత్ కమ్యూనిటీ ఎడ్యుకేటర్ శ్యామల అన్నారు. పెద్దపల్లిలోని బాలికల జూనియర్ కళాశాలలో మిషన్ పరివర్తన, మహిళా సాధికారత కేంద్రం సంయుక్త ఆద్వర్యంలో గురువారం జరిగిన అవగాహన కార్యక్రమంలఒ విద్యార్థులకు డ్రగ్స్ వల్ల కలిగే అనర్థాల గురించి వివరించారు. డ్రగ్స్ మహమ్మారి పట్టణాలు దాటి పల్లెలకు చేరిందని ముఖ్యంగా యువత మాదకద్రవ్యాలకు బానిసలై జీవితాలు నాశనం చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సరదాగా మొదలైన వ్యసనం ప్రాణాలు పోయే వరకు వెంటాడుతుందని, చదువులు వదిలి సర్వస్వం కోల్పోయి నిర్భాగ్యులవుతున్న యువత నేరాలకు పాల్పడేందుకు వెనకాడడంలేదని శ్యామల ఆందోళన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో హబ్ కోఆర్డినేటర్ అరుణ, జనరల్ స్పెషలిస్ట్ సుచరితలతో పాటు ప్రిన్సిపల్ రవీందర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## సెప్టెంబర్ 10 లోపు టాస్క్ కోర్సులలో యువత రిజిస్ట్రేషన్ చేసుకోవాలి

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**ఇంజనీరింగ్, డిగ్రీ కళాశాలలో టాస్క్ కోర్సుల పై అవగాహన కల్పించాలి**

**2023-2024 %ు% 2024-2025 పాసైన అభ్యర్థులకు ఉచిత శిక్షణ, ఉపాధి కల్పన**

**టాస్క్ కోర్సుల పై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్**



**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,(ప్రజాజ్యోతి), సెప్టెంబర్-04:** సెప్టెంబర్ 10 లోపు టాస్క్ కోర్సులలో యువత రిజిస్ట్రేషన్ చేసుకొవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.గురువారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో టాస్క్, జిల్లా ఎంప్లాయిమెంట్ కార్యాలయం ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రంలో డిగ్రీ, ఇంజనీరింగ్, వివిధ వృత్తి నేర్పిన కోర్సులు పూర్తి చేసిన వారిలో ప్రస్తుతం 30 శాతం అభ్యర్థులకే ఉద్యోగ అవకాశాలు లభిస్తున్నాయని, వీటిని కనీసం 60 నుంచి 65 శాతానికి పెంచడమే లక్ష్యంగా టాస్క్, టీ- హబ్, టీ -వర్క్స్ వంటి వివిధ సంస్థలు పని చేస్తున్నాయని అన్నారు. టాస్క్ , జిల్లా ఎంప్లాయిమెంట్ కార్యాలయం ఆధ్వర్యంలో 2023-2024 %ు% 2024-2025 విద్య సంవత్సరంలో డిగ్రీ ఉత్తీర్ణులైన అభ్యర్థులకు ఉచిత శిక్షణ మరియు ఉపాధి అవకాశాలు టెలి పెర్ఫార్మెన్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీలో కల్పించబడునని,యువతకు ఉపాధి అవకాశాలు లభించేందుకు అవసరమైన సాఫ్ట్ స్కిల్స్, ఇతర నైపుణ్య శిక్షణ 15 రోజుల పాటు అందించేందుకు చర్యలు చేపట్టామని అన్నారు. శిక్షణ తర్వాత అభ్యర్థులకు ఉపాధి అవకాశాలు కూడా లభిస్తాయని అన్నారు. పెద్దపల్లి ప్రాంతీయ టాస్క్ సెంటర్ నందు గ్రాడ్యుయేషన్, ఇంజనీరింగ్ పూర్తి చేసిన అభ్యర్థులకు వివిధ నైపుణ్య కోర్సులలో ఉచితంగా శిక్షణ అందించడం జరుగుతుందని, సెప్టెంబర్ 10 లోపు ఆసక్తి గల యువత తమ పేర్లు రిజిస్ట్రేషన్ చేసుకోవాలని కలెక్టర్ తెలిపారు. పెద్దపల్లి ప్రాంతీయ టాస్క్ సెంటర్ నందు శిక్షణ పొందిన అనేక మంది అభ్యర్థులకు 3 నుంచి 7 లక్షల రూపాయల ప్యాకేజీ లతో మల్టి నేషనల్ కంపెనీలలో ఉపాధి లభించిందని కలెక్టర్ తెలిపారు. ప్రస్తుత పోటీ ప్రపంచంలో డిగ్రీ తో పాటు సాఫ్ట్ స్కిల్స్, ఇతర శిక్షణ చాలా అవసరమని అన్నారు. ప్రాంతీయ టాస్క్ సెంటర్ నందు అందించే కోర్సులు, నైపుణ్య శిక్షణ గురించి డిగ్రీ, ఇంజనీరింగ్, ఇతర వృత్తిని పుణ్య కళాశాలలో ఓరియంటేషన్ ప్రోగ్రాం నిర్వహించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు . ఈ సమావేశంలో టాస్క్ ప్రతినిధులు ప్రదీప్ రెడ్డి ప్రోగ్రామ్ మేనేజర్ , సుధీర్ గారు మరియు టెలిపర్ఫోన్స్ కంపెనీ ప్రతినిధులు గీతు చక్రబర్తి వైస్ ప్రెసిడెంట్ , అతుల్ శర్మ - సీనియర్ డైరెక్టర్ , జిల్లా ఉపాధి కల్పన అధికారి తిరుపతి రావు , మేనేజర్ గంగ ప్రసాద్, కౌసల్య, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## గణేష్ నిమజ్జనం ప్రశాంతంగా జరిగేలా పటిష్ట చర్యలు

**కరీంనగర్ పోలీస్ కమీషనర్ గౌష్ ఆలం**





**కరీంనగర్ క్రైం,సెప్టెంబర్ 04,ప్రజాజ్యోతి:** కరీంనగర్ కమిషనరేట్ వ్యాప్తంగా గణేష్ నిమజ్జనం ప్రశాంతంగా జరిగేలా పటిష్ట చర్యలు తీసుకున్నామని కరీంనగర్ పోలీస్ కమీషనర్ గౌష్ ఆలం తెలిపారు. ఈ సందర్భంగా కరీంనగర్ కమిషనరేట్ పరిధిలోని చొప్పదండి లో గణేష్ నిమజ్జనం నిర్వహించే ఎస్.ఆర్.ఎస్.పి. కెనాల్ , కరీంనగర్ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని గణేష్ నిమజ్జనం నిర్వహించే బొమ్మకల్ చెరువు లను సీపీ , రూరల్ ఏసీపీ విజయ కుమార్ తో కలిసి గురువారం సందర్శించారు.ఈ సందర్భంగా అధికారులకు పలు సూచనలు చేసారు.పోలీస్ కమీషనర్ మాట్లాడుతూ నిమజ్జన ప్రదేశాలలో పటిష్టమైన భద్రత ఏర్పాట్లు చేయాలని, ముఖ్యంగా బారికేడ్లు, సరైన లైటింగ్, క్రేన్లు మరియు అదనపు డ్రైవర్లను అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. ఎలాంటి అత్యవసర పరిస్థితి తలెత్తినా వెంటనే సహాయం అందించేందుకు ఈతగాళ్లను, లైఫ్ జాకెట్స్, లైఫ్ బోయ్స్ తో పాటు మొబైల్ బైక్ లను ఫైర్ అధికారులు సిద్ధంగా ఉంచుకోవాలని సూచించారు.నిమజ్జన ప్రదేశాలలో ఆరోగ్య శిబిరాలను ఏర్పాటు చేసి, అంబులెన్స్ ను అందుబాటులో ఉంచాలని వైద్య అధికారులకు సూచించారు. ఊరేగింపు జరిగే మార్గాల్లో, నిమజ్జనం పూర్తయ్యే వరకు విద్యుత్ శాఖ అధికారులు, సిబ్బంది అందుబాటులో ఉండి విద్యుత్ సరఫరాకు ఎలాంటిఅంతరాయం కలగకుండా చూసుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో కరీంనగర్ రూరల్ ఏసీపీ జి విజయకుమార్ ఇన్స్పెక్టర్లు ప్రదీప్ , నిరంజన్ రెడ్డి,ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## గణేష్ నిమజ్జన ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్యే గంగుల



**కరీంనగర్ క్రైం,సెప్టెంబర్ 04,ప్రజాజ్యోతి:** చింతకుంట కెనాల్ వద్ద శుక్రవారం జరగనున్న గణేష్ నిమజ్జన ఏర్పాట్లను మాజీ మంత్రి,ఎమ్మెల్యే గంగుల కమలాకర్ గురువారం పరిశీలించారు,గణేశ్ నిమజ్జనం ప్రశాంతంగా జరిగే విధంగా చూడాలని ప్రజలకు కావలసిన అన్ని సౌకర్యాలను ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు,అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు,నిమజ్జన ప్రక్రియ ముగిసే వరకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని కోరారు,ఎమ్మెల్యే వెంట వివిధ శాఖల అధికారులు,ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# మెరుగైన విద్యా బోధన అందించేందుకు ప్రణాళికలు సిద్ధం

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**క్వాలిటీ ఎడ్యుకేషన్ అందించేందుకు తీసుకోవాల్సిన చర్యల పై సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్**

పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ,(ప్రజా జ్యోతి), సెప్టెంబర్-04: పాఠశాలలో మెరుగైన విద్యా బోధన అందించేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. గురువారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో ప్రభుత్వ పాఠశాలలో క్వాలిటీ ఎడ్యుకేషన్ అందించేందుకు తీసుకోవాల్సిన చర్యల పై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, విద్యా శాఖలో ఇటీవల వచ్చిన పదోన్నతుల కారణంగా ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయుల కొరత రాకుండా మండల పరిధిలో అవసరమైన చోట అడ్జెస్ట్ మెంట్ చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. జిల్లాలో సింగల్ టీచర్ స్కూల్ సంఖ్య తగ్గించాలని అన్నారు. జిల్లాలో అవసరమైన చోట హెల్పర్ ల ఏర్పాటు అవకాశాల పై రిపోర్ట్ అందించాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో క్వాలిటీ ఎడ్యుకేషన్ అందించేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. ఉపాధ్యాయులకు అవసరమైన శిక్షణ అందించి బోధన విధానం



మెరుగయ్యేలా చూడాలని అన్నారు. కాంప్లెక్స్ సమావేశాల్లో సబ్జెక్టు వారిగా సిలబస్ డిస్కస్ చేయాలని, పిల్లలు అధికంగా భాగస్వామ్యం అయ్యేలా బోధన ఉండాలని అన్నారు. ఈ సమావేశంలో జడ్పి సీఈఓ నరేందర్, ఎస్ ఓ లు షేక్ ,మల్లేష్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# విద్యాలయం ఆవరణ పరిశుభ్రం

**కలెక్టర్ ఆదేశాల మేరకు నర్మాలలోని తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ విద్యాలయంలో పనులు**

**పోతిరెడ్డిపల్లిలో విద్యార్థుల సౌకర్యార్థం జీపీ భవనంలోని గది కేటాయింపు, పారిశుధ్య పనులు**





రాజన్న సిరిసిల్ల సెప్టెంబర్ - 04 (ప్రజా జ్యోతి ): గంభీరావుపేట మండలం నర్మాలలోని తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ విద్యాలయం ఆవరణలో పరిశుభ్రత పనులు గురువారం చేశారు. ఆ విద్యాలయాన్ని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేసిన విషయం తెలిసిందే. కలెక్టర్ ఆదేశాల మేరకు విద్యాలయం, సిబ్బంది క్వార్టర్స్ ఆవరణలోని పరిసరాలను అధికారులు బ్లేడ్ ట్రాక్టర్, సిబ్బందితో పరిశుభ్రంగా చేయించారు. దీంతో ఆవరణ అంతా శుభ్రంగా మారింది.పోతిరెడ్డిపల్లిలో ఎల్లారెడ్డిపేట మండలం పోతిరెడ్డిపల్లి గ్రామంలో పా పనులు చేశారు. ఆ గ్రామంలో కలెక్టర్ సందీప్ కుమార్ ఝా పర్యటించి, వెంటనే పరిశుభ్రత పనులు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. దీంతో అధికారులు రోడ్డు వెంట, వీధుల్లో పారిశుధ్య పనులు, చెత్తా చెదారం తొలగించారు. అంగన్వాడీ విద్యార్థుల సౌకర్యార్థం తాత్కాలికంగా గ్రామపంచాయతీ భవనంలోని ఒక గదిని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశాల మేరకు కేటాయించారు. దీంతో అంగన్వాడీ కేంద్రాన్ని జీపీ భవనంలోని గదిలోకి తరలించారు. విద్యార్థులకు సౌకర్యాలు ఉన్న గది అందుబాటులోకి వచ్చింది. విద్యార్థుల తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు.

# యూరియా కోసం రైతుల ధర్నా



కోనరావుపేట:సెప్టెంబర్.4(ప్రజా జ్యోతి): యూరియ కోసం రైతులు రోడ్డుపై ధర్నా చేశారు. ఆరుగలం కష్టపడి వేసిన వరి పంటకు యూరియ దొర్కదమని నెలల తరబడి ఎదిరి చుసిన యూరియ దొరకడం లేదని వేసిన పంట వేసిన మాదిరిగానే ఉందని, యూరియ వేస్తేనే పైరు వేపుగా వస్తదని .రైతులు,యూరియ కోసం కోనరావుపేట మండలం మరిమడ్ల గ్రామంలో రైతులు రోడ్డెక్కి ధర్నా చేశారు. యూరియ కావాలని రైతులు రోడ్డుపైకి వచ్చి ధర్నా చేసే పరిస్థితి రావడం బాధాకరం అని,కాంగ్రెస్ రైతు ప్రభుత్వం అని చెప్పుకోవడం తప్ప రైతుల కోసం పట్టించుకోవడం లేదని ఆవేదన చెందారు.అనంతరం మండల వ్యవసాయ అధికారి సందీప్ కుమార్ మరిమడ్ల కు చేరుకుని రైతులకు యూరియ వచ్చేలా చూస్తామని ఎంత అవసరం ఉన్నదో తెలుసుకుని రైతులకు నచ్చజెప్పరు ఇందులో మాజీ సర్పంచ్ మట్ల అశోక్,లక్కం భాస్కర్,నారాయణ రమేష్,రాజు, శ్రీనివాస్,వేణు రైతులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# గురువులకు సమాజంలో ప్రత్యేక స్థానం

**ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత నరేందర్ రెడ్డి**



సుల్తానాబాద్ సెప్టెంబర్ 5 (ప్రజా జ్యోతి): ఎంతోమంది ఉన్నతమైన స్థానానికి ఎదిగేందుకు విద్యాబుద్ధులు నేర్పే గురువులకు సమాజంలో ప్రత్యేక స్థానం ఉంటుందని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత నరేందర్ రెడ్డి అన్నారు. గురువారం సుల్తానాబాద్ లోని ఆల్ఫోర్స్ పాఠశాలలో ముందస్తు ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు . ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ సమాజ నిర్మాణంలో గురువుల పాత్ర ఎంతో బాధ్యతతో కూడుకున్నదన్నారు. ఉపాధ్యాయ వృత్తి ఎంతో కఠినమైనప్పటికీ గౌరవప్రదంగా ఉంటుందన్నారు. మారుతున్న కాలానికి అనుగుణంగా ఎప్పటికప్పుడు కొత్త విషయాలు తెలుసుకొని విద్యార్థులకు విద్యాబోధన చేయడం గురువులకు దక్కుతుందన్నారు. ఎంతోమందికి ఆదర్శంగా నిలిచే గురువులు ఎక్కడ కనిపించినా గౌరవ మర్యాదలు ఇవ్వాలని విద్యార్థులకు సూచించారు. గురువులను ఉద్దేశించి విద్యార్థులు ప్రదర్శించిన నాటిక , నృత్యాలు పలువురిని ఆకర్షించాయి అనంతరం ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ తో పాటు అధ్యాపకు బృందం విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## గణేష్ మండపాల్లో పిఏసిఎస్ చైర్మన్ శ్రీనివాస్ ప్రత్యేక పూజలు



మంథని, సెప్టెంబర్ 04 (ప్రజాజ్యోతి): మండలం లోని పుట్టపాక, నగరంపల్లి గ్రామాల్లోని గణేష్ మండపాల్లో సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ గురువారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. పుట్టపాక లోని ఎస్ సి కాలనీ, నగరంపల్లిలో నిగణేష్ మండపాల్లోపూజలు నిర్వహించారు. పుట్టపాకలో కటికనపల్లి రవీందర్ డబ్బులతో ఏర్పాటు గణనాథున్ని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా చైర్మన్ శ్రీనివాస్ ప్రజలంతా సిరి సంపదలతో ఆయురారోగ్యాలు పాడి పంటలతో సుభిక్షంగా ఉండాలని వినాయకుని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎడ్ల శ్రావణ్, పోరెడ్డి తిరుపతి రెడ్డి, శీలం ప్రభాకర్, బిరుదు రమేష్, సవాయి గణేష్, చాట్లపల్లి రాజయ్య, ఆకుల సురేష్, కన్నూరి సుదర్శన్, పోచయ్య, తిరుపతి, వెంకటస్వామి, సంతోష్, మంథని వినోద్, గద్దల రాజయ్య, స్వామి, సదానందం, రవి, మంథని పోచం, బూడిద రాజయ్య పాల్గొన్నారు..

# లొంక కేసారం గ్రామంలో వినాయక మండపం వద్ద అన్నదానం

**- మాజీ సర్పంచ్ ఎండి. మంజూర్ సేవా కార్యక్రమం**



రామగిరి, సెప్టెంబర్ 04 (ప్రజాజ్యోతి):రామగిరి మండలంలోని లొంక కేసారం గ్రామంలో నవరాత్రి ఉత్సవాల సందర్భంగా వినాయక మండపం వద్ద మాజీ సర్పంచ్ ఎండి. మంజూర్ తన సొంత ఖర్చులతో అన్నదానం నిర్వహించాగ, గ్రామస్తులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రసాదం స్వీకరించారు. గ్రామంలోని హనుమాన్ ఆలయం వద్ద జరిగే శ్రీరామనవమి, హనుమాన్ జయంతి, వినాయక చవితి, బతుకమ్మ వంటి పండుగలను మంజూర్ తన సొంత ఖర్చుతో కులమత భేదాలు లేకుండా ప్రతి సంవత్సరం ఘనంగా నిర్వహిస్తుంటారు. స్వార్థం కోసం ఆలోచించే ఈ రోజుల్లో, ఒక ముస్లిం నాయకుడు హిందూ పండుగలను ఇలా జరపడం, గ్రామ ప్రజల ప్రశంసలు అందుకుంటోంది. మా పండుగలను ఇంత అంగరంగ వైభవంగా చేసిపెడుతున్న మంజూర్ మా మా సర్పంచ్ గా పనిచేయడం అదృష్టంగా భావిస్తున్నాం అని గ్రామస్థులు ఈ సందర్భంగా తెలిపారు.